జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 88 | హైదరాబాద్, జనవరి 19 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# టీఆర్ఎస్ లెక్కలు కలిసొచ్చేనా..?

## నేతల్లో ఆశలు పెంచిన కేసీఆర్



ఫైల్ ఫొటో

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో మార్పు మొదలైంది. ఇక్కడి రాజకీయాల్లో బీజేపీ బలపడుతుండటంతో.. అధికార టీఆర్ఎస్ అప్రమత్తమైంది. ఈ క్రమంలో కేసీఆర్ తన వ్యూహాలకు పదును పెట్టారు. ఆయన వ్యూహాలు ఎలా ఉన్నా.. తమ రాజకీయాలకు కేసీఆర్ ప్లాన్ వల్ల లాభం కలుగుతుందేమో అని కొందరు నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు చెందిన కేరళ సీఎం విజయన్‌తో కేసీఆర్ భేటీ తరువాత తెలంగాణలో కొత్త సమీకరణాలకు తెరలేచే అవకాశం ఉందని ఊహాగానాలు మొదలయ్యాయి. వామపక్షాలతో కలిసి జాతీయ స్థాయిలో పని చేయాలని భావిస్తున్న టీఆర్ఎస్.. రాష్ట్రస్థాయిలోనూ ఆ పార్టీ నేతలతో కలిసి పని చేసే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది. అదే జరిగితే.. చాలాకాలం నుంచి గెలుపు చూడని వామపక్ష నేతలు మళ్లీ టీఆర్ఎస్ సపోర్ట్‌తో అయినా ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.నిజానికి తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ ఇప్పటికీ బలహీనంగానే ఉంది. అందులో ఖమ్మం, నల్లగొండ జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో వామపక్షాలకు ఎంతోకొంత బలంగా ఉంది. తమ బలానికి టీఆర్ఎస్ బలం కూడా తోడైతే.. ఇక్కడి కొన్ని సీట్లు గెలుచుకోవచ్చని వామపక్ష నేతలు లెక్కలు వేసుకుంటున్నట్టు సమాచారం. అయితే కేసీఆర్ రాజకీయాలు, ఆయన వ్యూహాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కాబట్టి వామపక్షాలతో సఖ్యత కోసం ప్రయత్నిస్తున్న కేసీఆర్.. ఆ సంబంధాన్ని ఎన్నికలకు కొనసాగిస్తారా ? అన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. మరోవైపు రాజకీయాల్లో పొత్తులు పెట్టుకోవడం టీఆర్ఎస్‌కు పెద్దగా కలిసిరాలేదు.రెండుసార్లు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్.. ఏ పార్టీతోనూ అధికారికంగా పొత్తు పొత్తు పెట్టుకోకుండానే అధికార పీఠాన్ని సొంతం చేసుకుంది. ఈ కారణంగానే టీఆర్ఎస్ నాయకత్వం కచ్చితంగా తమతో పొత్తు పెట్టుకుంటుందా ? లేదా ? అనే సందేహంతో వామపక్షాలు ఉన్నాయని తెలుస్తోంది. అయితే వామపక్షాలు కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉండేందుకైనా తమతో కలుపుకుంటాయని మరికొందరు లెక్కలు వేసుకుంటున్నారు. (మిగతా 3లో..)

# గణతంత్ర వేడుకల్లో ఉగ్రదాడికి కుట్ర..

## ఇంటెలిజెన్స్ అలర్ట్.. ప్రధాని మోడీకి ముప్పు!



న్యూఢిల్లీ: భారత్ ఘనంగా నిర్వహించే వేడుకలపై ఉగ్రవాదుల కన్ను ఎప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవాలు, గణతంత్ర దినోత్సవాలను ఆటంక పరచాలనే వక్రబుద్ధి ఏళ్లుగా ఉగ్రవాద సంస్థల్లో కొనసాగుతున్నది. ఈ సారి కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను టార్గెట్ చేసుకుని ఉగ్ర బీభత్సం చేయాలని కుట్ర పన్నినట్టు నిఘా వర్గాలకు హెచ్చరికలు వచ్చినట్టు తెలిసింది. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రధాని మోడీ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన అతిథులపైనా దాడి చేసే కుట్రలు జరుగుతున్నట్టు సమాచారం. ఇంటెలిజెన్స్‌కు వచ్చిన కొన్ని హెచ్చరికలను ఓ మీడియా సంస్థ పరిశీలించింది. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉగ్రవాదులు లక్ష్యం చేసుకున్నట్టు ఇంటెలిజెన్స్‌కు వచ్చిన సమాచారం తెలుపుతున్నది. అంతేకాదు, ఆ వేడుకల్లో పాల్గొనబోతున్న ప్రధాని మోడీ సహా ఇతర ప్రముఖులనూ టార్గెట్ చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు కజక్‌స్తాన్, కిర్గిజిస్తాన్, తజికిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల నేతలు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ రీజియన్‌లో ప్రాబల్యం ఉన్న ఉగ్రవాద గ్రూపుల నుంచి ఈ ముప్పు ఉన్నట్టు ఆ హెచ్చరికలు వెల్లడించాయి.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో (మిగతా 2లో..)



## వరంగల్ లో మంత్రులను అడ్డుకున్న రైతులు

వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు వెళ్లిన మంత్రులకు నిరసన సెగ తగిలింది. పంట నష్టంపై సీఎం కేసీఆర్ సూచనల ప్రకారం మంగళవారం నర్సంపేట మండలం ఉప్పల్ తండాలో వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పూర్తిగా నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు వెళ్లారు. అయితే తమను పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, అధికారులతో వాగ్వాదానికి దిగారు. మంత్రులను నిలదీశారు రైతులు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. రైతులను అడ్డుకున్నారు పోలీసులు. దీంతో రైతులతో మాట్లాడేందుకు వేసిన టెంట్ దగ్గరకు కూడా రాకుండానే అక్కడ్నుంచి వెనుదిరిగారు మంత్రులు.

# కోవిడ్ పరీక్షలు పెంచండి..

## రాష్ట్రాలకు కేంద్రం లేఖ



న్యూఢిల్లీ: పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కోవిడ్ పరీక్షల నిర్వహణ తగ్గడంపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. నిర్దిష్ట ప్రాంతాల్లో పాజిటివిటీ కేసుల ట్రెండ్ కొనసాగుతున్న దృష్ట్యా వ్యూహాత్మక విధానాలను అనుసరించాలని, తక్షణం కోవిడ్ పరీక్షలను పెంచాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారంనాడు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది.వైరస్ వ్యాప్తి జాడను సమర్ధవంతంగా తెలుసుకుని, వ్యాధి విస్తరించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కోవిడ్ పరీక్షలను పెంచాలని ఆ ఉత్తర్వుల్లో కేంద్రం పేర్కొంది. వైరస్ వ్యాప్తి చెందకుండా తక్షణ చర్యల్లో భాగంగా కొత్త క్లస్టర్లు, హాట్‌స్పాట్‌లు గుర్తించాలని, కంటైన్మెంట్ జోన్‌లు ఏర్పాటు చేయాలని సూచించింది. జనవరి 10న ఐసీఎంఆర్ జారీ చేసిన టెస్టింగ్ స్ట్రాటజీని అనుసరించాలని పేర్కొంది. ఢిల్లీ సహా కొన్ని రాష్ట్రాల్లో కేసుల సంఖ్య తగ్గుతున్నట్టు గణాంకాలు చెబుతుండగా, కోవిడ్ పరీక్షలు తగ్గడం వల్లే కేసుల నమోదు తగ్గుతున్నాయన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ఈ తాజా ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు పాజిటివ్!



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి కలకలం రేపుతోంది. రోజురోజుకి పాజిటివ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. నిత్యం లక్షల్లో కేసులు నమోదవుతున్నాయి. ఇటు తెలంగాణ వ్యాప్తంగా థర్డ్ వేవ్ విజృంభిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ, ఫ్రంట్‌లైన్ వారియర్స్ సైతం కొవిడ్ బారిన పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, అధికారులను సైతం కరోనా మహమ్మారి కంగారు పెడుతోంది.తాజాగా తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు కరోనా వైరస్ సోకింది. స్వల్ప లక్షణాలతో ఆస్పత్రితో చేరినట్లు ఆయన వెల్లడించారు. స్వల్పంగా కరోనా లక్షణాలు కనిపించడంతో ఆయన టెస్ట్ చేయించుకున్నారు. రిజల్ట్ పాజిటివ్ గా వచ్చింది. దీంతో ఐసోలేషన్, చికిత్స కోసం ఆసుపత్రిలో చేరుతున్నట్టు హెల్త్ డైరెక్టర్ స్వయంగా తెలిపారు. ఏ విధమైన ఆందోళన, అపోహలు అవసరం లేదని, త్వరలోనే కరోనా నుంచి కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ప్రజల ముందుకు వస్తానని శ్రీనివాసరావు చెప్పారు. కరోనా మహమ్మారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని హెల్త్ డైరెక్టర్ సూచించారు. కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఇదిలావుంటే, గాంధీ ఆస్పత్రిలో 120 మంది వైద్య సిబ్బందికి కరోనా సోకింది. ఉస్మానియా పరిధిలో 159 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఆదిలాబాద్ రిమ్స్‌లో 73 మంది వైద్య సిబ్బందికి కరోనా సోకింది.

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

## నలుగురు కానిస్టేబుళ్లు మృతి



ములుగు: ములుగు జిల్లా వెంకటాపురం మండల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో నిన్న ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మరణించారు. గ్రేహౌండ్స్ కు చెందిన మధు అనే కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. కానిస్టేబుల్ మధుకు అర చేతిలోంచి బుల్లెట్ కుడివైపు ఛాతీలోకి దూసుకు వెళ్లింది. దీంతో పోలీసు అధికారులు కానిస్టేబుల్ ను హుటా హుటిన హన్మకొండకు తరలించారు. అక్కడి నుంచి ఆర్మీకి చెందిన ప్రత్యేక హెలికాప్టర్ లో హైదరాబాద్ బేగంపేట ఎయిర్ పోర్టుకు పంపించారు. అక్కడ నుంచి ప్రత్యేక అంబులెన్స్ లో సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రికి తరలించారు. అక్కడ కానిస్టేబుల్‌కు వైద్యులు శస్త్ర చికిత్స చేస్తున్నారు. పోలీసు శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రికి చేరుకుని మధు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డీజీపీ మహేందర్ రెడ్డి మధును పరామర్శించి ధైర్యం చెప్పారు. గ్రే హౌండ్స్ చీఫ్ శ్రీనివాసరెడ్డి, ఇంటిలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్, (మిగతా 3లో..)

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# దేవాస్ తప్పించుకోకుండా ప్రభుత్వం పోరాడుతోంది : నిర్మల సీతారామన్



న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఆంట్రిక్స్ కార్పొరేషన్, దేవాస్ మల్టీమీడియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య 2005లో జరిగిన ఒప్పందం మోసపూరితమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. యూపీఏ ప్రభుత్వం ఈ కేసులో ఆర్బిట్రేటర్‌ను నియమించలేదన్నారు. దేవాస్ కంపెనీని వైండింగ్ అప్ చేయాలని (మూసేయాలని) నేషనల్ కంపెనీ లా అపిలేట్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించిందని, సమగ్రమైన ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం తప్పుడు పనులకు ఏ విధంగా పాల్పడిందో సుప్రీంకోర్టు ఆర్డర్ స్పష్టం చేస్తోందన్నారు. ఆంట్రిక్స్-దేవాస్ ఒప్పందం దేశ భద్రతకు వ్యతిరేకమని చెప్పారు. భారత దేశ ప్రజలకు ఏ విధంగా మోసం జరిగిందో కాంగ్రెస్ చెప్పాలన్నారు. దేశ భద్రతా ప్రయోజనాలకు ఉపయోగించే బ్యాండ్ స్పెక్ట్రమ్‌ను ఆంట్రిక్స్-దేవాస్ ఒప్పందం కోసం కేటాయించడానికి యూపీఏ ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగపరిచిందని ఆరోపించారు. ఆంట్రిక్స్ ఒప్పందం ద్వారా జరిగిన మోసం నుంచి దేవాస్ కంపెనీ తప్పించుకోకుండా చూడటం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి న్యాయస్థానంలోనూ పోరాడుతోందని చెప్పారు. పన్ను చెల్లింపుదారుల సొమ్మును కాపాడటం కోసం తాము పోరాడుతున్నామన్నారు. తాము పోరాడని పక్షంలో ఆంట్రిక్స్-దేవాస్ ఒప్పందం కోసం పెద్ద ఎత్తున సొమ్ము చెల్లించవలసి వచ్చి ఉండేదన్నారు. రెండు ఉపగ్రహాలపై స్పేస్ సెగ్మెంట్ కెపాసిటీ లీజు కోసం ఈ ఒప్పందం కుదిరింది. అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో 2011లో డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో దేవాస్ ఇండియా-మారిషస్ బైలేటరల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ అగ్రిమెంట్‌ను ఉటంకిస్తూ దావా వేసింది. పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్, ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లలో విజయాలు సాధించింది. (మిగతా 2లో..)

# ఘనంగా ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ పుట్టినరోజు వేడుకలు











హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) : స్నేహ్ క్లబ్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు , ఓయూ టెక్నాలజీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, టెక్నాలజీ అండ్ ఫార్మసీ డీన్,బిఓఎస్, హెడ్, అడిషినల్ కంట్రోలర్ గా సేవలు అందించిన ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ పుట్టినరోజు వేడుకలు స్నేహా సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో పాటు స్నేహా సంస్థల డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొని శ్యామ్ సుందర్ తో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితం పూర్తి సంతోషాన్ని ఇచ్చిందన్నారు చారిటీ కార్యక్రమాలు చేపడుతూ, బహుజనుల అభివృద్ధికి పాటుపడేలా స్నేహా సంస్థల ద్వారా కృషి చేయడానికి అవకాశం కల్పించిన శివ భాగ్యారావు కి ధన్యవాదాలు తెలిపారు. స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ బహుజనుల అభివృద్ధికి కృషి చేస్తూనే ఆయన చిన్నాన కోరిక మేరకు కవిగా రాణించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓ నాగేశ్వరరావు, కేకేఆర్ఎం ఫౌండర్ అండ్ మాస్టర్ కి డైరెక్టర్ లయన్ కుసుమ భోగరాజు, హెచ్ ఆర్ ద్వా శర్మ ,లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగాల భీమారావు, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ ఎం. సుబ్బారావు, ఫైనాన్స్ మేనేజర్ రామారావు మరియు స్నేహా సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుద్యోగ భృతికై భారతీయ జనతా యువమోర్చా డిమాండ్



రాయికల్, 18 జనవరి (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది నీళ్ల, నిధులు నియామకాల కోసమే, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కానీ నిరుద్యోగులకు ఉద్యోగం కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ఉద్యోగలకై నోటికేషన్లు విడుదల చేయలేదు. ఏం.ఎల్. సి ఎన్నికలలో నిరుద్యోగులతోని నిరుద్యోగ భృతి ఇస్తానని మాట ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు. కానీ ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి ఎవ్వలేదు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి నియామకాలు చేపట్టాలని భారతీయ జనతా యువ మోర్చ డిమాండ్ చేస్తూ రాయికల్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ మండల అధ్యక్షుడు ఆర్.మధుకుమర్, పట్టణ అధ్యక్షుడు చిలివెరి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పి. నరేష్, కోషనదికారి సింగు నవీన్, ఉపాధ్యక్షులు గుడికందుల ప్రదీప్, కటకం కిషోర్, శ్రీగద్దే సుమన్, సభ్యులు ఇల్లెందుల సాయి, కొట్టే రాజు, పవన్, శశి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పులుమద్ది గ్రామంలో ఖండిత కందకాల తనిఖీ: డి ఆర్ డి ఓ కృష్ణన్



వికారాబాద్ బ్యూరో 18 జనవరి ప్రజా పాలన : ఉపాధి హామీ పనులలో భాగంగా ఖండిత కందకాల పనులను వేగవంతం చేయాలని డి ఆర్ డి ఓ కృష్ణన్ సూచించారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ నాగరాజు, ఏపీఓ శ్రీనివాసు లతో కలిసి గ్రామంలో ఖండిత కందకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ కృష్ణన్ మాట్లాడుతూ పర్యటనలో భాగంగా పులుమద్ది గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఎక్కువసేపు పని చేస్తే ఎక్కువ అమౌంటు రావడం జరుగుతుందని వివరించారు. బృహత్ పల్లె ప్రకృతి వనం ను సందర్శించి మొక్కలను చాలా బాగా పెంచారని ప్రశంసించారు. వాటిని ఇలాగే మెయింటెన్ చేయాలని సెక్రెటరీ షాహేందర్ రెడ్డి కి ఉపాధి హామీ టీఏ కి సూచించారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కలను పెంచే బ్యాగులను తనిఖీ చేశారు. నర్సరీ నిర్వహణ చాలా బాగుందని మొక్కల వారీగా బోర్డులు నర్సరీ నిర్వహణ రిజిస్టర్ లను నర్సరీ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇట్టి తనిఖీలో నవీన్ సెక్రెటరీ మరియు గ్రామ సర్పంచ్ ఉన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఉగ్ర దాడికి కుట్ర..

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యే ప్రముఖులతోపాటు ప్రజా సముదాయంపైనా, కీలక కట్టడాలపైనా, జనసమ్మర్ధమైన ప్రాంతాలపైనా ఉగ్రవాదులు ఫోకస్ చేయనున్నట్టు తెలిసింది. ఈ దాడులను డ్రోన్‌ల సహాయంతోనూ చేపట్టే అవకాశాలు ఉన్నాయని సమాచారం. లష్కర్ ఎ తాయిబా, ది రెసిస్టెన్స్ ఫోర్స్, జైషే మొహమ్మద్, హర్కత్ ఉల్ ముజాహిదీన్, హిజ్బుల్ ముజాహిదీన్‌లు ఈ ఉగ్ర కుట్రల వెనుక ఉన్నట్టు నిఘా వర్గాలకు అందిన సమాచారం. అంతేకాదు, పాకిస్తాన్‌లోని ఖలిస్తానీ గ్రూపులు పంజాబ్‌లో వేళ్లూనుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. పంజాబ్‌కు క్యాడర్‌ను పంపి అక్కడ మిలిటెన్సీని పెంచాలని యోచిస్తున్నట్టు సమాచారం వచ్చింది. అంతేకాదు, పంజాబ్ సహా ఇతర రాష్ట్రాల్లోనూ వారు లక్షిత దాడులకు పాల్పడటానికి ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిసింది. 2021 ఫిబ్రవరిలో ఇంటెలిజెన్స్‌కు అందిన సమాచారం ప్రకారం ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థలు ప్రధాని మోడీ సమావేశాలు, టూర్‌లపై దాడులు చేయాలని ప్లాన్‌లు వేస్తున్నాయి. పంజాబ్ పర్యటనలో భద్రతా లోపం 20 నిమిషాల పాటు ఓ ఫ్లై ఓవర్‌పై నిలిచిపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత తన పర్యటనను రద్దు చేసుకుని అక్కడి నుంచి వెనక్కి రావల్సి వచ్చింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.ప్రధాని పర్యటనలో ఆయన భద్రతా లోపంలో తమ బాధ్యత లేదని పంజాబ్ ప్రభుత్వం తెలిపింది. చివరి నిమిషంలో రూట్ మార్చారని పేర్కొంది. ఆ ఘటనను బీజేపీ చిత్రిస్తున్న విధానం చూస్తే.. తమ రాష్ట్రాన్ని అప్రదిష్టపాలు చేసే కుట్రగా స్పష్టం అవుతున్నదని పంజాబ్ సీఎం చరణ్‌జిత్ సింగ్ చన్ని అన్నారు. అంతేకాదు, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడానికే ఈ ఘటనను ఉపయోగించుకుంటున్నట్టు తెలుస్తున్నదని పేర్కొన్నారు. తాము ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని చంపడానికి కాచుక్కూర్చున్నట్టుగా మాట్లాడారని పేర్కొన్నారు.

## కలమడుగు రేవులో మెస్రం వంశీయుల పూజలు

### పవిత్ర గంగా జలంతో తిరుగు ప్రయాణం



జన్నారం రూరల్ జనవరి 18 ప్రజాపాలన: మండలంలోని కలమడుగు గోదావరి రేవులోని అత్త మడుగులో మెస్రం వంశీయులు పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని నాగోబా అలయంలోని నాగోబాకు మెస్రం వంశీయులు కలమడుగులోని గోదావరి గల హస్థిమడుగు నుండి గంగాజలం తిసుకేల్లి అభిషేకం చేస్తారు, ఈ నెల 12న కేస్లాపూర్ నుండి 100 కుటుంబములకు చెందిన 130 మంది మెస్రం వంశీయులు సుమారు 80 కిలోమీటర్ల మెర కాలినడకన బయులుదేరి మంగళవారం కలమడుగు గోదావరి రేవులోని హస్థిమడుగుకు చేరుకున్నారు, ముందుగా గంగాస్నానం చేసిన అనంతరం పిత్రుదేవతలకు పూజలు చేశారు, అందరు ఒకచోట కూర్చుని సహపంక్తి బోజనం చేశారు, ప్రత్యేకంగా మెస్రం వంశీయులు దగ్గర ఉండే జరిలో సేకరించిన గంగా జలంతో కేస్లాపూర్ కు తిరుగు ప్రయాణమయ్యారు, జనవరి 27 ఇంద్రవెల్లి మండలం ఇంద్రదేవి అలయంకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం సాయంత్రం కేస్లాపూర్ లోని మర్రిచెట్టు వద్దకు చేరుకుంటారు, మూడు రోజుల అక్కడే బస చేస్తారు, 31 వ తేదినా అర్ధ రాత్రి నాగోబా అలయంకు చేరుకుని వెంట తెచ్చిన పవిత్ర గంగా జలంతో అభిషేకం చేసిన తర్వాత జాతర ప్రారంభమవుతుందని మెస్రం వంశీయులు పీఠాధిపతి మేస్రీ వెంకటారావ్ పటేల్, మెస్రం వంశీయులు చిను పటేల్, బాదిరావ్ పటేల్, కలుద కోసురావు పటేల్, హన్మాంతరావ్ లు తెలిపారు.



## బాల్య పార్థివదేహానికి నివాళులర్పించిన జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు గుగులోత్ పంతు



బోనకల్ జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ పడమర తండా నివాసి అయిన బాదావత్ బాల్య(70) మంగళవారం తెల్లవారుజామున ఇటీవల అకాల మరణం చెందగా వారి పార్థివదేహానికి ఖమ్మం జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు గగు లోతు పంతు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భానోత్ మాన్యా నాయక్, బానోతు లాలూ, బానోతు నాగేశ్వరరావు, బానోతు దుర్గ,గుగులోత్ సైదులు, భానోత్ శ్రీరాములు, భానోత్ సాదు, బానోతు లాలు, గిరిజన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంతెనను నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




మేడిపల్లి, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ నుండి చిలుకానగర్ కు వెళ్లే ప్రధాన దారిలో గత కొన్ని సంవత్సరాలుగా శిధిలావస్థలో ఉన్న వంతెనను నూతనంగా నిర్మించాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సదర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నుండి చిలుకానగర్ కు వెళ్లే ప్రధాన దారిలో ఉన్న వంతెన చిన్నపాటి వర్షానికి అతలాకుతలం అవుతుందని, ఈ సమస్యను ఎన్ని సార్లు ప్రజలు మున్సిపల్ కమిషనర్, సిబ్బందికి విన్నవించుకున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలతో పాటు ప్రజలు వెళ్తుంటారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా వంతెన మునిగి వర్షపు నీరు అలాగే నిలిచిపోవటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నూతన వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, నాచారం డివిజన్ ఇంఛార్జి మేడల మల్లికార్జున్ గౌడ్. సుధాకర్ శెట్టి,కాలనీ వాసులు మల్లారెడ్డి బుచ్చిరెడ్డి. దేవేందర్. కృష్ణ. అశోక్ రెడ్డి. మహేష్. పరమేష్. ఉమేష్.కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి ఆర్గనైజ్ సెక్రెటరీ సంజయ్ జైన్. జిల్లా.ఎస్ టి సెల్ చైర్మన్ గణేష్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ కె ఆర్ ట్రస్ట్ దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక చేయూత



వికారాబాద్ బ్యూరో 18 జనవరి ప్రజా పాలన : దేవాలయాల నిర్మాణానికి రూ.9 లక్షల 16 వేలు ఆర్థిక సహకారం అందజేశామని ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి అన్నారు. మంగళవారం మర్పల్లి మండలంలోని పట్లూరు గ్రామంలోని శ్రీ హనుమాన్ మందిరం పున:నిర్మాణం లో భాగంగా ఆలయ నిర్మాణానికి రూ.4 లక్షల 16 వేలు, అలాగే పంచలింగాల్ లో నిర్మిస్తున్న బ్రహ్మంగారి మఠానికి రూ.5 లక్షలు తమ వంతు ఆర్థిక సహాయం చేసినట్లు కొండల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని, దేవాలయాలకు వెళ్లడం వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మదుకర్, ఎంపీపీ లలిత రమేష్, డిసీసీబీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ పసియుద్దీన్, కో అప్షన్ సభ్యుడు సోహెల్, సర్పంచులు ధరమ్ సింగ్, సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చంద్ర శేఖర్, మాజీ సర్పంచులు సురేష్, రామదాసు గౌడ్, దాసు గౌడ్, శంకర్, టిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు సురేష్ కుమార్, నాయకులు అశోక్, సంగన్న, మల్లయ్య, రవి, రవీందర్ రెడ్డి, అశోక్, శ్రీశైలం, ప్రవీణ్ రెడ్డి, రమేష్, వడ్ల సంగయ్య, మల్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, జనార్ధన్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## బంజార సంస్కృతితో వస్తున్న గోర్ మాటి సినిమాను ఆదరించండి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :బంజార సంస్కృతిని ప్రతిబింబిస్తు బంజారా బిగ్ సినిమా బ్యానర్ లో వస్తున్న గోర్ మాటి సినిమాను అందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు సినిమా హీరో శంకర్ జాదవ్,ప్రొడ్యూసర్ రేఖ్యా నాయక్.సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సినిమాలో ముఖ్య పాత్రలు వహించిన అందరూ పాల్గొని సినిమా పోస్టర్ ను విడుదల చేశారు. డైరెక్టర్, హీరో శంకర్ జాదవ్ మాట్లాడుతూ బంజారా భాషలో వస్తున్న గొప్ప చిత్రం గోర్ మాటి అని ఈ చిత్రాన్ని అందరూ థియేటర్ లో చూసి భారీ విజయాన్ని అందించాలని కోరారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదిరే అభి,సిరి రాజ్ ,కరిష్మా కుమార్ తదితరులు నటించినట్లు వారు తెలిపారు.



జై భీమ్

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహించే బహుజన మాక్ అసెంబ్లీ ఏపీ ,ముగింపు కార్యక్రమానికి రావడానికి శ్రీ వి.వి లక్ష్మీనారాయణ గారు IPS vrs ,addl. Director General of Police ( popularly known as J D Laxminarayana)అంగీకరించారు .

శివ భాగ్య రావు బహుజన IRS vrs నేషనల్ కన్వీనర్

జై పూలే జై బహుజన జై భారత్


## ఎన్టీఆర్‌కు భారతరత్న బిరుదు ప్రధానం చేయాలి: తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి డిమాండ్

మధిర జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ 26 వ వర్ధంతి సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారిపేట, మధిర నియోజకవర్గ కార్యాలయంలో ,జలుగుమాడు, అంబేత్కర్ సర్కిల్ వద్ద ,మరియు ఎన్టీఆర్ సర్కిల్ నందలి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించి అన్నదానం కార్యక్రమాలు నివహించి ఆ ఆ యాకేంద్రాలలో ముఖ్య నాయకులు మాట్లాడారు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి 26వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు డా''వాసిరెడ్డి రామనాథం గారి సమక్షంలో దేశం పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ అన్న సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనేది టిడిపి సిద్ధాంతం అని పేర్కొని తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడాలని చైతన్యాయాత్ర చేసి ప్రజలను మేల్కొలిపి పార్టీపెట్టిన 9ది నెలలలోనే అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొలిపి చరిత్ర సృష్టించారని సుపరిపాలన అందించారరని అని అన్నారు తెలుగువారి కీర్తిని నలుదిశలా వ్యాపింపజేసి ప్రపంచానికి చాటారు ఆంధ్రుల అన్న గా పేరొందిన స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి సేవలు మర్చిపోలేనివని కొనియాడారు. ఎస్సీ , ఎస్ టి, బిసి , మైనారిటీలకు పేదవారికి రైతులకు మహిళలకు పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి, రాజకీయ అవకాశాలు కల్పించి తన ఘనత చాటుకున్నారన్నారు కిలో బియ్యం రెండు రూపాయలకు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు పరిచి,మండల వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి జనరంజకంగా పరిపాలించారని కొనియాడారు ,నట రత్న, రాజకీయ రత్న అయిన ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదును కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో టిడిపి బలపడుతున్నదని విస్తరించుచు న్నదని వచ్చే జనరల్ ఎన్నికలలో కీలక పాత్రవహిస్తుందని ఆదిశగా పార్టీ శ్రేణులు శ్రమించి ప్రజల మద్దతు చూరగొనాలని రాబోయే ఎన్నికలలో మాస్ క్లాస్ లీడర్ అయిన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బక్కని సారధ్యంలో పలు నియోజక వర్గాలలో తెలుగుదేశం జెండా ఎగురవేయలని రామనాథం శేఖర్ బాబు హనుమంతరావు పుల్లారావులు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, మధిర టౌన్ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, మధిర మండల అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడే పెల్లి రాణి, మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, వర్మ గడ్డం రమేష్, మేడ వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, వాసిరెడ్డి ప్రకాశ్ రావు , చౌదరి, పగిడిపల్లి కాశీ రావు, విజయమ్మ, గద్దల ప్రకాశరావు సుందర్రావు, ఏసోబు చిరపంగి ఆశీర్వాదం చాటారు ముసిలి వాసిరెడ్డి ఉపేందర్ ఎలమంచిలి శివ, సతీష్, ఎల్ ఎమ్ ఎల్ శ్రీను వినుకొండ కృష్ణ మూర్తి వేల్పుల కొండ ఈశ్వరరావు రంగయ్య ఇంకా పలువురు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు జయప్రదం గావించారు



## ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఐజీ ప్రభాకర రావుతో సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలోనే ఉండి మధు ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## టీఆర్ఎస్ లెక్కలు కలిసొచ్చేనా..?

(మొదటి పేజీ తరువాయి)

ఒకవేళ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటే.. రాజకీయ ప్రయోజనం కోసం కచ్చితంగా టీఆర్ఎస్ తమతో పొత్తు పెట్టుకుంటుందని వామపక్ష నేతలు భావిస్తున్నారు. అదే జరిగితే.. తాము బలంగా ఉన్న కొన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నేతలు అనుకుంటున్నారు. ఎక్కడెక్కడ పోటీ చేయాలనే దానిపై కూడా రెండు వామపక్ష పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయని సమాచారం. అయితే టీఆర్ఎస్ కాకపోయినా.. కాంగ్రెస్‌తో కలిసి ముందుకు సాగేందుకు వామపక్షాలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయని తెలుస్తోంది.

## తాసిల్దార్‌కు వినతిపత్రం

**పోల్కంపల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు**

**ప్రజలు పోరాడి సాధించుకున్న భూమి ప్రజలకే దక్కాలి: సిపిఎం**



పోల్కంపల్లి గ్రామంలో గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటం ద్వారా సాధించుకున్న భూమి పేద ప్రజలకే దక్కాలని సిపిఎం నాయకులు ఎ.వెంకటేష్, సీహెచ్ నర్సింహ్మ అన్నారు.మంగళవారం రోజు పోల్కంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 176లో గల మూడు ఎకరాల సిపిఎం పార్టీ భూ పోరాటం తో వచ్చిన భూమిని టిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి అక్రమంగా అనుభవిస్తున్నడు టీఆర్ఎస్ పార్టీ నాయకుడు డి.నర్సింహ్మ నుంచి విడిపించి పేద ప్రజలకు దక్కే విధంగా పంపిణీ చేయాలని ఇబ్రహీంపట్నం మండల తహాశీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారుఈసందర్భంగా వారు మాట్లాడుతూ.ఈభూమి గతంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు పోరాడి సాధించుకున్నదని ఈ భూమిపై పోల్కంపల్లి ప్రజలకే హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ అండదండలతో భూమి ఆక్రమించుకొని ఇప్పుడు భూమి తనదేనని అంటున్నాడని అన్నారు. ఇలాంటి వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18 (ప్రజాపాలన) : జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు రావలసిన పెండింగ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూశన రాజన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు కాకపోవడంతో, గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుందని కొన్ని గ్రామాలలో సర్పంచులు వారి సొంత డబ్బులతో పనులు చేసి, ఆ బిల్లులు ఇప్పటివరకు రాకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో ఇప్పటికే అప్పులబాధతో 16 మంది సర్పంచులు చనిపోయారని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీల అభివృద్ధి కొరకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్,లు పాల్గొన్నారు.

## వట్టి వాగు కాల్వకు మరమ్మతులు పూర్తి చేస్తాం: అడిషనల్ కలెక్టర్ వరుణ్ రెడ్డి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18 (ప్రజాపాలన) : ఇటీవల కురిసిన వర్షానికి వట్టి వాగు కాల్వకు గండి పడటంతో కెనాల్ కి మరమ్మత్తులు జరిపించి రైతులకు సాగునీరు అందిస్తామని అడిషనల్ కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఈదుల వాడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గండి పడిన కాల్వ కి మరమ్మతు పనులు జరుగుతున్నాయని వాటిని త్వరలోనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. అలాగే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రహదారులపై చెత్తా చెదారం, వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వీరి వెంట ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ యాదవ్, సర్పంచ్ బూసి భీమేష్, వార్డు సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





బోనకల్, జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 26 వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం జరిగినది. అన్ని గ్రామాల్లో జండా ఆవిష్కరణ చేసి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ జండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని, పేద ప్రజల సంక్షేమం కోసం కిలో రెండు రూపాయల బియ్యం, పక్కా గృహాలు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకురావడం, మహిళ లకు ఆస్తిలో సగభాగం మరియు మహిళల సాధికారత కోసం 33% రిజర్వేషన్,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ పరంగా పెద్దపీట వేయడం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో పరిపాలన సాగించిన గొప్ప మహానుభావుడని కొనియాడారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వల్లంకొండ వెంకట రామయ్య, పార్లమెంటరీ జిల్లా రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సాదినేని హనుమంతరావు, రాష్ట్ర గిరిజన సంఘం కార్యదర్శి బానోతు శివల నాయక్, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మైనేని రవికుమార్ లు మాట్లాడుతూ తెలుగువారి కీర్తిప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని,కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డు ను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు, సంద్ర ప్రసాద్, బంధం అనిల్ కుమార్, బండి రామారావు,కొమ్మినేని సైదయ్య, చేబ్రోలు జనార్దన్,బంధం రంగయ్య,బంధం హుస్సేన్, బంధం నాగేశ్వరరావు ,చిత్రాల వెంకటేశ్వర్లు,గుడిమళ్ల శ్రీను,తాటి బద్రి తదితరులు పాల్గొన్నారు.

## వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలను సాగు చేయాలి

**జిల్లా ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ అధికారి డి.చక్రపాణి**




వికారాబాద్ బ్యూరో 18 జనవరి ప్రజా పాలన : వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలను సాగు చేయాలని జిల్లా ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ అధికారి డి చక్రపాణి హితవుపలికారు. మంగళవారం కేంద్ర పట్టు మండలి మరియు రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ, వికారాబాద్ జిల్లా,వారి ఆధ్వర్యంలో మోమిన్పేట్ రైతు వేదిక లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగ్గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ, రైతులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వరికి ప్రత్యామ్నుయంగా మల్బరీ, పుచ్చ, తర్బూజా, బొప్పాయి సాగు చేయాలని కోరారు. మోమింపెట్ ప్రాంతం మంచి %శ్రీఫ్వతీఱవ% భూముల ఉండడం వల్ల ఉద్యాన పంటలకు అనుకూలం. హైదరాబాద్ కి సమీపాన ఉండడం వలన కూరగాయల సాగు చేపట్టవచ్చు. సెంట్రల్ సిల్క్ బోర్డ్, శాస్త్రవేత్త డాఎం యస్. రాజదురై మల్బరీ మరియు పట్టు పురుగుల పెంపకం గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం పట్టు ధర చాలా ఎక్కువగా పలుకుంతుంది అని తెలిపారు . మల్బరీ సాగు గురుంచి వివరించారు. పట్టు పురుగుల పెంపకం, వాటి యాజమాన్య పద్ధతులు గురుంచి వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఏ మల్లికార్జున్ పట్టు రైతులకు ముల్బరీ సాగులో సలహాలు, సూచనలు అందించినారు. మల్బరీ తోట సాగుకు, షెడ్ నిర్మాణానికి మరియు స్టాండ్లు కు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే రాయితీల గురించి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగరాజు నుండి విచ్చేసి బొప్పాయి, పుచ్చకాయలు మరియు తర్బుజా పంటల సాగు గురించి వివరించారు. బొప్పాయి సాగు లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు తో పాటు నూతన పద్తతులు గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ శ్రినివాస్ రెడ్డి, %వీఱా% శ్రీమతి వసంత వెంకట్, రైతు వేదిక కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, స్థానిక ఉద్యాన అధికారులు ఎండీ , పట్టు పరిశ్రమ అధికారి వ్యవసాయ అధికారి జయశంకర్, పెంటయ్య మరియు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేసినారు.

## గంజాయి స్థావరాలపై టాస్కోఫోర్స్ దాడులు



జన్నారం రూరల్, జనవరి 18, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్ పరిధి లో గంజాయి నివారణ చర్యల్లో బాగంగా రామగుండం టాస్క్ ఫోర్స్ సీఐ మహేందర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చన్న, జన్నారం ఎస్సై సతీష్ లు టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొర్రి గూడ, బాదం పల్లి, దేవుని గూడా, కిష్టాపుర్, ధర్మారం రోడ్ ప్రాంతాలలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి సేవిస్తున్న రహస్య స్థావరాలు గుర్తించి వాటిని ధ్వంసం చేశారు. అదేవిధంగా గంజాయి ప్యాకెట్లు , సేవించడానికి ఉపయోగిస్తున్న సీసాలు, వస్తువులను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భం గా టాస్క్ ఫోర్స్ సీఐ ఏకే మహేందర్ మాట్లాడుతూ గంజాయి అమ్మడమే కాదు సేవించడం , కలిగి ఉండడం కూడా నేరమే అని అన్నారు. ఈ లాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది యువత తరుచూ గంజాయి సేవిస్తూ, పెడదారి పడుతున్నారనే సమాచారం మేరకు, రహస్యంగా గంజాయి సేవిస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో రహస్యంగా గంజాయి సేవిస్తున్న, అమ్ముతున్న వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి యొక్క పూర్తి సమాచారం సేకరించడం జరిగిందని అన్నారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంపత్ కుమార్ , భాస్కర్ గౌడ్,శ్రీనివాస్, శ్యామ్ సుందర్ ,రాకేష్ , సురేష్ లు పాల్గొన్నారు.




# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 19, జనవరి 2022


## 'రెట్టింపు' కష్టాల్లోకి నెట్టిన మోదీ!

ఆర్థిక తోడ్పాటు అందించడం కంటే పేదలకు చేయదగ్గ సహాయం మరేముంటుంది? నగదు బదిలీ ద్వారా పేదప్రజలను ఆదుకోవడాన్ని ఆర్థికశాస్త్ర నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ గట్టిగా సమర్థిస్తున్నారు. ' పన్నుల రూపేణా సమకూరిన డబ్బు పేదలకే చేరాలి. అందుకు అర్హతలు నిర్ణయించడం అన్నింటికన్నా ముఖ్యం. భారత జనాభాలో అట్టడుగున ఉన్న 60శాతం మందికి నగదు బదిలీ చేయాలి. తద్వారా జరిగే నష్టమేమీ ఉండదు' అని ఆయన అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుపరుస్తున్న పలు సంక్షేమ పథకాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపీ కొడుతున్న విషయం రహస్యమేమీ కాదు. 2022 సంవత్సరం నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అయితే ఆ తరువాత కేంద్రప్రభుత్వం రూపొందించిన అనేక రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతుల కష్టాలు రెట్టింపయ్యాయి. ఇది ఎవరూ కొట్టివేయలేని నిజం. ఇదే వాస్తవం గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ భారతీయ రైతుల పక్షాన, ఒక రైతుగా కూడా ప్రధానమంత్రి మోదీకి లేఖ రాశారు. ఎరువుల ధరలు 50 నుంచి 100 శాతం పెరిగాయో లేదో, పెరిగిన ధరల ప్రభావంతో రైతాంగం మరిన్ని నష్టాలలో కూరుకుపోతున్నదో లేదో, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నారో లేదో భారతీయ జనతాపార్టీ నాయకులు జవాబివ్వాలి. ప్రధానమంత్రికి కేసీఆర్ రాసిన లేఖకు కౌంటర్‌గా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రాసిన లేఖలో పస లేకపోగా రైతుల సమస్యలపై ఆయన అవగాహనా రాహిత్యమే బట్టబయలయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రైతులు నలిగిపోతున్నారనే కథనాలను కొందరు వండి వార్చుతున్నారు. నిజానికి, రైతుల కడగళ్లకు ఎవరు బాధ్యులు? రాష్ట్రమో, కేంద్రమో ఎవరో ఒకరు బాధ్యులవుతారు. దోషి ఎవరో తేల్చకుండా, విలన్ ఎవరో నిర్ణయించకుండా రైతులు నలిగిపోతున్నారంటే ఎలా అర్థం చేసుకోవాలి? అసాధారణ స్థాయిలో పెరుగుతున్న ధరలకు కళ్లెం వేయవలసిన వారు ఎవరు? ధరలను నియంత్రించవలసింది ఎవరు? ముడిసరుకుల ధరలు, ఉత్పత్తివ్యయం, రవాణా ఛార్జీలు, దిగుమతి సుంకం భారంతో ఎరువుల ధరలు పెరుగుతున్నట్లు ఫెర్టిలైజర్ కంపెనీల వాదన. ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రాష్ట్రానికి కేంద్రం ఉచిత సలహాలు ఇస్తోంది. ఎరువుల ధరల పెంపుదలతో రైతులపై పెట్టుబడి భారం పెరుగుతోంది. వ్యవసాయరంగాన్ని కుదేలు చేయడానికే కేంద్రప్రభుత్వం ధరలు పెంచుతున్నదని సీఎం కేసీఆర్ విరుచుకుపడ్డారు. రైతులపై భారం పడకుండా ఉ ండడానికి తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని సీఎం వెల్లడించలేదని ఒక వార్తాకథనం వచ్చింది. ఉచిత ఎరువుల హామీ విషయం ఏమయిందని అటు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఇటు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో రైతుల అవసరాలకు సరిపడా ఉచిత ఎరువులు పంపిణీ చేస్తామని కేసీఆర్ గతంలో ప్రకటించిన మాట నిజమే. పంట పెట్టుబడి కోసం రబీ, ఖరీఫ్ సీజన్లకు కలిపి ఎకరానికి రూ. 10 వేలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తోంది. ఇప్పటివరకు రూ. 50,000 కోట్లు రైతులకు పంపిణీ చేసింది. పంట పెట్టుబడి అంటే ఎరువులు, ఇతర సేద్య దినుసులు కాదా? ఈ దృష్ట్యా రేవంత్, సంజయ్ ప్రశ్నలు అర్థరహితం. ఎరువులను పూర్తిగా సబ్సిడీపై ఇవ్వాలని, పంట పెట్టుబడి మొత్తాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ డిమాండ్ చేస్తున్నారు. 70 ఏళ్లుగా ఎరువులపై సబ్సిడీ కొనసాగుతోందని ఆయన కేంద్రప్రభుత్వానికి గుర్తు చేశారు. వ్యవసాయ కార్యకలాపాలను గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇదివరకే తీర్మానం చేసి పంపింది. కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్ధాలతో ప్రధానమంత్రికి లేఖ రాశారని బండి సంజయ్ తన లేఖలో పేర్కొన్నారు. .రైతుల పాలిట రాబందుగా మారిన కేసీఆర్ రైతుబంధునంటూ సంబరాలు చేసుకుంటున్నారని కూడా ఆయన విమర్శించారు. రైతు శ్రేయస్సుకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చినంత ప్రాధాన్యం దేశంలో మరే ముఖ్యమంత్రి అయినా ఇస్తున్నారా? ఇవ్వడం లేదు కదా. ఇదే ప్రతిపక్షాలకు మింగుడుపడని వ్యవహారం. కేసీఆర్ మానసపుత్రికల్లో రైతుబంధు, రైతుబీమా ముఖ్యమైనవి. రైతుల ముఖాల్లో నిండు ఆనందం కోసం ఆయన ఎంతదూరమైనా వెళ్ళగలరు. ప్రభుత్వమే రైతుల తరఫున ప్రీమియం చెల్లిస్తూ మూడున్నరేళ్లుగా అమలు చేస్తున్న రైతుబీమా వంటి పథకం దేశంలో మరెక్కడా లేదు. దాదాపు 72 వేల మంది రైతులకు ఈ పథకం ద్వారా పరిహారం అందింది. ఒక్కో కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ. 3618. 55 కోట్ల సహాయం పరిహారంగా అందినట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నవి. పుట్టెడు దుఃఖంలో ఉండే రైతు కుటుంబానికి కేసీఆర్ దూరదృష్టితో అమలుపరుస్తున్న రైతుబీమా పథకం ఒక గొప్ప ఓదార్పు. అప్పులు, ఇతర కారణాలతో దాదాపు 75 వేల మంది రైతులు తెలంగాణలో ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం ఉన్నది. అనారోగ్యంతోనూ, రోడ్డు ప్రమాదాల్లోనూ కన్ను మూసినవారూ ఉన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతులు కూడా ఉన్నారు. ఈ మరణాలన్నిటినీ ఒకే గాటన కట్టి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయి. అకస్మాత్తుగా కొవిడ్ బారిన పడి మరణించిన ఎంతోమంది రైతులు ఈ బీమా పథకం ఉన్నందున ఐదు లక్షల రూపాయల సహాయాన్ని పొందగలిగారు. ప్రభుత్వం ప్రతి ఏటా వేయి కోట్లకు పైగా ఈ పథకంపై ఖర్చు చేయడం ప్రభుత్వానికి భారమే. అయితే రైతుబంధు అమలు చేస్తున్నప్పుడు అందుకు తోడుగా ఇలాంటి బీమా సౌకర్యాన్ని కూడా కలగజేయడం సముచితంగా ఉంటుందని కేసీఆర్ భావిస్తున్నారు. మరి ఆయన రైతు పక్షపాతి కదా. ఇదే కేసీఆర్‌కు ఒక విలక్షణ గుర్తింపు తీసుకువస్తోంది. తరతరాలుగా విస్మరిస్తూ వచ్చిన 'జనసంక్షేమం' పైకి అందరి దృష్టిని నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ మళ్లించారు. సామాజిక సంక్షేమాన్ని ఆయన బలంగా ప్రతిపాదిస్తున్నారు. ఈ ఆధునిక కాలంలో 'అభివృద్ధి' దిశను మార్చటం ద్వారా అమర్త్యసేన్ ఐక్యరాజ్యసమితి కార్యాచరణను కూడా ప్రభావితం చెయ్యగలిగారు. ఆర్థిక సంస్కరణలకు ముందు విద్య, వైద్యం, ఆహార లభ్యత వంటివి సంస్కరించినప్పుడే నిజమైన ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమని ప్రభుత్వాలు గుర్తించేలా ఆయన వాదిస్తూ వస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌కు ఏయే రంగాల్లో రాష్ట్రం చితికిపోయి ఉన్నదో, ఏయే రంగాలు విధ్వంసమయ్యాయో పరిపూర్ణ అవగాహన ఉన్నది. వాటిపై ఉద్యమకాలంలో ఎంతో సుదీర్ఘంగా ఆయన అధ్యయనం చేశారు. ఆయన ఆలోచనలు ఎలా కార్యరూపం దాల్చుతున్నాయో సాగునీటి రంగంతో పాటు వివిధ రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తే అర్థమవుతుంది. ప్రజలకు, ముఖ్యంగా ,రైతులకు ఏమి కావాలో కేసీఆర్‌కు తెలుసు. అందుకే ఆయన దూరదృష్టిపై జాతీయస్థాయిలో చర్చ జరుగుతోంది.

# పెట్టుబడిదారీ విధానంలో ద్రవ్య మార్కెట్లు

ఇప్పుడు మన ప్రభుత్వం కాలాన్ని మళ్ళీ వెనక్కి నడిపించాలని చూస్తోంది. ఇప్పుడు మన దేశ ఆర్థిక వ్యవస్థ ఆనాటి వలస పాలన రోజుల్లో ఉన్నట్టే తయారౌతోంది. ఈ నిజాన్ని దాచిపెట్టడం వలన ప్రయోజనం లేదు. ఆర్థిక సంస్థల మీద ఎటువంటి ఆంక్షలూ లేవు. అవి స్పెక్యులేటివ్ పెట్టుబడుల వైపు తమ వనరులను మళ్ళించకుండా నిరోధించే విధానాలేవీ ఇప్పుడు అమలులో లేవు. ఉన్న కొద్దిపాటి చట్టాలూ ఆ విధమైన మళ్ళింపును నిరోధించగల శక్తి కలిగి లేవు. పెట్టుబడిదారీ వ్యవస్థలో ద్రవ్య మార్కెట్ల నడక అంతా తప్పుల తడకగా సాగుతుందని ప్రఖ్యాత ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ వాదించాడు. ఒక "సంస్థ" రూపంలో ఉండే ఆస్తికి, ఒక చట్టా వ్యాపారంలో "స్టాక్" లేదా "షేర్" రూపంలో ఉండే ఆస్తికి మధ్య ఉండే మౌలికమైన తేడాను పెట్టుబడిదారీ వ్యవస్థ చూడదు అని కీన్స్ అన్నాడు. ఒక సంస్థ నుండి అది సాగించే కార్యకలాపాల ద్వారా దాని యజమానికి నిరంతరం ప్రతిఫలం వస్తూ వుంటుంది. అది ఒక స్టాక్ గాని, షేర్ గాని ... తర్వాత కాలంలో మరింత ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చునన్న అంచనా తోటే చేతులు మారుతుంది. అంతే తప్ప అలా అమ్మకుండా దగ్గర అట్టేపెట్టుకుంటే దానిమీద ఎటువంటి ప్రతిఫలమూ దాని యజమానికి ముట్టదు. చట్టా వ్యాపారం (స్పెక్యులేషన్)లో ఒకానొక షేర్ లేదా మరో రూపంలో (డిబెంచర్, డెరివేటివ్, ఫ్యూచర్స్ వగైరా) ఉండే ఆస్తి దాని అసలు విలువను ప్రతిబింబించదు. అసలు విలువ అంటే ఏమిటి? ఆ షేర్ మీద రాబోయే కాలంలో ఎంత డివిడెండు వస్తుందో దాని ప్రస్తుత విలువ అన్నమాట (ఉదా: ఆర్థిక సంవత్సరం ముగిశాక ఒక కంపెనీకి ఎంత లాభం వచ్చిందో లెక్కించి, దానిలో షేర్‌హోల్డర్లకు ఎంతెంత వాటాలు ప్రకటించాలో నిర్ణయిస్తుంది. ఆర్థిక సంవత్సరం ముగిశాక ఆ షేర్ మీద వచ్చే డివిడెండు విలువను ఇంకా ముందుగానే అంచనా వేసుకుని దానిని కొనుగోలు చేస్తారు. ఇదే స్పెక్యులేషన్). ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయిన సంపదలో వినియోగానికి పోగా అదనంగా ఉన్న సంపదను మళ్ళీ పెట్టుబడి పెట్టడానికి మళ్ళిస్తారు. అలా మళ్ళించిన సంపద స్పెక్యులేటివ్ మార్కెట్‌లో ప్రవేశిస్తుంది. ఇక్కడ కొత్తగా సరుకు ఉత్పత్తి కాదు. కాని పెట్టిన పెట్టుబడికంటే అదనంగా స్పెక్యులేషన్ ద్వారా సంపాదించుకోవాలనే ఆశతో పెట్టుబడులు పెడతారు. ఇక్కడే వాళ్ళ అంచనాలు దెబ్బ తింటూంటాయి. ప్రజలు వినియోగించే సరుకుల ఉత్పత్తి కోసం పెట్టుబడి పెట్టినప్పుడు ఉపాధి కల్పన జరుగుతుంది. సరుకుల ఉత్పత్తి పెరగడంతోబాటు వాటిని వినియోగించగల సామర్థ్యమూ సమాజానికి పెరుగుతుంది. దానికి బదులు సరుకుల ఉత్పత్తితో సంబంధం లేని స్పెక్యులేటివ్ మార్కెట్‌లో పెట్టుబడులు పెరిగితే సరుకుల వాస్తవ వినిమయమూ పెరగదు, ఉపాధి కల్పనా జరగదు. దాని వలన నిరుద్యోగం పెరుగుతుంది. స్టాక్ మార్కెట్‌లో సంభవించే హెచ్చుతగ్గులు ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతాయి. నిరుద్యోగం పెరుగుతున్నకొద్దీ మార్కెట్ లో సరుకులు వినియోగం కాకుండా మిగిలిపోతాయి. అది "అధికోత్పత్తి" సంక్షోభానికి దారి తీస్తుంది. ఈ పరిస్థితిని నివారించాలంటే మిగులు సంపదను పెట్టుబడి పెట్టడం కాని, మిగులును పంపిణీ చేయడం కాని ద్రవ్య మార్కెట్లకు విడిచిపెట్టెయ్యకూడదు అని కీన్స్ వాదించాడు. ఒకవేళ విడిచిపెడితే నిరుద్యోగం పెరిగి పెరిగి సమాజం భరించలేనంత స్థాయికి చేరుతుంది. అప్పుడు ఆ వ్యవస్థ కొనసాగడం అసాధ్యం అవుతుంది. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను నిలబెట్టాలన్నది కీన్స్ ఆకాంక్ష. కనుక, దానిని కాపాడడానికి కీన్స్ చెప్పిన పరిష్కారం "పెట్టుబడులను ప్రభుత్వమే నియంత్రించడం". ఆ విధంగా ప్రభుత్వ నియంత్రణ ఉన్నప్పుడు సమాజంలో అత్యధిక స్థాయిలో ఉపాధి కల్పన జరిగేలా, దాదాపు అందరికీ ఉపాధి లభించేలా చూడవచ్చు. అప్పుడు అధికోత్పత్తి సమస్యను నివారించవచ్చునని



కీన్స్ భావించాడు. దీనర్థం నిరుద్యోగం ప్రబలినప్పుడు మాత్రమే ప్రభుత్వం మార్కెట్ లో జోక్యం చేసుకోవాలని కాదు. స్పెక్యులేషన్ జోరుగా సాగుతున్న సందర్భాలలోనూ ప్రభుత్వం జోక్యం చేసుకోవలసి వుంటుంది. నిజానికి ఉపాధి కల్పన గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడే మార్కెట్లు వేగం పుంజుకుంటాయి. దానితోబాటు స్పెక్కులేషన్ కూడా జోరందుకుంటుంది. అటువంటప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా, కేవలం స్టాక్ మార్కెట్ పడిపోయి, నిరుద్యోగం బాగా పెరిగిపోయాక తదనంతరం మాత్రమే జోక్యం చేసుకోడం వలన ప్రయోజనం ఉండదు. అందుచేత మార్కెట్ లో ప్రభుత్వం జోక్యం నిరంతరం ఉండాలి. స్టాక్‌మార్కెట్‌లో సంభవించే ఊపు, తాపులను అదుపు చేస్తూ, గరిష్ట స్థాయిలో ఉపాధి కల్పన ఎప్పుడూ ఉండేలా ప్రభుత్వం మార్కెట్లను నియంత్రించాలి. అందులో భాగంగానే ద్రవ్య మార్కెట్లనూ ప్రభుత్వం నియంత్రించాలి. ద్రవ్య మార్కెట్‌ను నియంత్రించడంలో ఆర్థిక సంస్థలను నియంత్రించడం అన్నింటిలోకీ ముందు జరగవలసిన పని. ఆ ఆర్థిక సంస్థలు (బ్యాంకులు, ఇన్సూరెన్స్ వగైరా) అసలు షేర్ మార్కెట్ వ్యాపారంలో స్పెక్యులేట్ చేయవచ్చా, లేదా అన్నది...ఆ షేర్ మార్కెట్‌లో మదుపులు పెట్టేవారికి నిధులను సమకూర్చవచ్చా లేదా అన్నది ప్రభుత్వమే నిర్ధారించాలి. అమెరికాలో ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో 'న్యూ డీల్' అమలు లోకి వచ్చింది. అప్పుడు గ్లాస్–స్టీగాల్ చట్టం ఆమోదించబడింది. ఆ చట్టం వాణిజ్య బ్యాంకింగ్‌ను, పెట్టుబడుల బ్యాంకింగ్‌ను స్పష్టంగా విభజించింది. ప్రజల నుండి డిపాజిట్లు స్వీకరించే వాణిజ్య బ్యాంకులు స్పెక్యులేషన్ వ్యవహారాల్లో తల దూర్చకూడదని నిషేధించింది. ఆ చట్టం చాలా కాలం తర్వాత మళ్ళీ క్లింటన్ హయాంలో రద్దు చేయబడింది. ఆ తర్వాత ఆస్తుల విలువలు స్పెక్యులేషన్ వ్యాపారం ఫలితంగా అమాంతం పెరిగిపోయి రియల్ ఎస్టేట్ బబుల్‌కు దారి తీసింది. ఆ బబుల్ పెరుగుతున్నంత కాలం అమెరికాలో, తక్కిన ప్రపంచంలో కూడా ఆర్థిక వ్యవస్థ ఆ బబుల్ తోబాటు పెరిగింది. ఒక్కసారిగా ఆ హౌసింగ్ బబుల్ బద్దలవడంతో అమెరికన్ ఆర్థిక వ్యవస్థతోబాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కూడా కుప్పకూలిపోయింది. నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయింది. ఈ పరిస్థితి కరోనా మహమ్మారి విజృంభించకమునుపే ఏర్పడింది. ఈ విధంగా స్పెక్యులేషన్ మీద ఆధారపడి ఆర్థిక వ్యవస్థ పెరగడం, తర్వాత కుప్పకూలడం అనేది...కేవలం ఉత్పత్తితో ముడిపడిన వాస్తవ ఆర్థిక వ్యవస్థని దెబ్బ తీయడమే కాదు. ద్రవ్య వ్యవస్థను కూడా దెబ్బ తీస్తుంది. అమెరికాలో హౌసింగ్ బబుల్ బద్దలయ్యాక ద్రవ్య మార్కెట్ కూడా కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చినప్పుడు ఒబామా ప్రభుత్వం ఏకంగా 13 లక్షల కోట్ల డాలర్ల సంపదను తోడ్పాటుగా అందించ వలసి వచ్చింది. ద్రవ్య మార్కెట్ లో జరిగే స్పెక్యులేషన్ ఫలితంగా నిరుద్యోగం పెరిగిపోవడమే కాదు, ఆర్థిక సంస్థలు నిలదొక్కుకోగలవా లేవా అన్న అసందిగ్ధ పరిస్థితి కూడా వస్తుంది. అందుచేత ఆర్థిక సంస్థలు ఈ స్పెక్యులేషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం కాని, స్పెక్యులేటర్లకు నిధులను అందించడం కాని చేయకుండా ప్రభుత్వం నిరోధించడం అవసరం. ఆ విధంగా ఆర్థిక సంస్థలను నిరోధించాలంటే ఆ సంస్థలను ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలుగా నడపడమే ఉత్తమ పరిష్కారం. అమెరికాలో హౌసింగ్ బబుల్ బద్దలయ్యాక, ఆ సంపన్న దేశాల్లోని ఆర్థిక సంస్థలు ఆ స్పెక్యులేషన్ వ్యాపారంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను విపరీతంగా పాల్గొన్న కారణంగా చావు దెబ్బ తిన్నాయి. వాటిని కూలిపోకుండా నిలబెట్టేందుకు భారీగా ప్రజా ధనాన్ని వెచ్చించాల్సి వచ్చింది. ఆ సందర్భంగానే ఆ ఆర్థిక సంస్థలను తిరిగి పాత మేనేజ్‌మెంట్లకు– అంటే ప్రభుత్వాలకు– అప్పజెప్పాలన్న డిమాండ్ బలంగా వచ్చింది. నిజానికి ఆ సమయంలో అమెరికాలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం నుండి పెద్ద మొత్తాలను సదరు ఆర్థిక సంస్థల ఎగ్జిక్యూటివ్‌లు తమ భారీ జీతాల చెల్లింపుకు, బోనస్‌లకు మళ్ళించారు. అవే సంస్థలు ప్రభుత్వ ఆధీనంలో గనుక నడిస్తే ఆ సంస్థల నిధులు పక్కదోవ పట్టకుండా, స్పెక్యులేటివ్ కార్యకలాపాల్లోకి మళ్ళకుండా సక్రమంగా వినియోగపడేలా చూడడం సాధ్యపడుతుంది. ఆ హౌసింగ్ బబుల్ బద్దలైనప్పుడు ఇండియాలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల పెట్టుబడులలో స్పెక్యులేటివ్ కార్యకలాపాల కోసం కేటాయించినవి దాదాపు ఏమీ లేవు. అటువంటి స్పెక్యులేటివ్ పెట్టుబడులు ఐసిఐసిఐ బ్యాంక్ వంటి ప్రైవేటు బ్యాంకులే ఏ మేరకైనా పెట్టాయి. ప్రభుత్వ ఆధీనంలో ఆర్థిక సంస్థలు నడవడం అనేది పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగేందుకు తోడ్పడుతుంది. ఐనప్పటికీ, పెట్టుబడిదారులు మాత్రం ఆ బ్యాంకులు ప్రభుత్వ ఆధీనంలో కొనసాగడానికి ఎంతమాత్రమూ సుముఖంగా ఉండరు. పెట్టుబడిదారీ విధానమే ఎటువంటి ప్రణాళికా లేని ఒక అరాచక వ్యవస్థ. అందులో ఆ పెట్టుబడిదారులు ఎంతసేపూ తమకు అత్యధిక లాభాలు రావాలనే ఆలోచన తోటే వ్యవహరిస్తారు తప్ప మొత్తం వ్యవస్థ కొనసాగడమెలా అన్నది వారికి పట్టదు. అందుచేత అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ పెట్టుబడిదారుల పట్ల ఎంత సానుకూలంగా వ్యవహరిస్తున్నా, ఆ ప్రభుత్వ ఆధీనంలో ఆర్థిక సంస్థలు కొనసాగడానికి ఆ పెట్టుబడిదారుల నుండి తీవ్ర వ్యతిరేకత అనివార్యంగా ఎదురౌతుంది. పెట్టుబడిదారులకు వారి లాభాలు తప్ప ఇంకేమీ పట్టకపోవచ్చు. కాని ప్రభుత్వానికి బాధ్యత ఉండాలి కదా? బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే ప్రభుత్వ ఆధ్వర్యం లోని బ్యాంకింగ్ వ్యవస్థను మొత్తంగా తీసుకెళ్ళి ఆ ప్రైవేటు పెట్టుబడిదారులకు సమర్పించడానికి సిద్ధపడితే దాన్నేమనాలి? అది ఎంత మతిమాలి పని? అటువంటి చర్య దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోడానికే దారితీస్తుంది కదా! కాని ఏం చేస్తాం? ప్రస్తుతం మనకున్న ప్రభుత్వం అటువంటిదే. దేశ ఆర్థిక వ్యవస్థ ఏమేరకైనా నిలదొక్కుకోగులగుతున్నదంటే దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రధాన భాగం ప్రభుత్వ ఆధీనంలో ఉండడమే కారణం. ఆ బ్యాంకులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి గనుక తమ డిపాజిట్లకు ఎటువంటి ఢోకా లేదని డిపాజిటర్లు ధీమాగా ఉంటారు. అందుచేత తమ డిపాజిట్లను వెనక్కి తీసేసుకోవాలనే భయం గాని, ఆత్రుత గాని వారికి ఉండదు. స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో గాని, బ్యాంకుల జాతీయీకరణకు మునుపు ప్రైవేటు బ్యాంకులే ఎక్కువగా నడుస్తున్నప్పుడు కాని ప్రజలకు బ్యాంకులమీద అటువంటి భరోసా ఏదీ ఉండేది కాదు. వారివద్దనున్న డబ్బును కరెన్సీ నోట్ల కట్టలుగా పరుపుల కింద దాచుకునేవారు. లేదా బంగారు ఆభరణాల రూపంలో దాచుకునేవారు. లేదా భూములు కొని ఆ రూపంలో భద్రపరుచుకునేవారు. బ్యాంకుల జాతీయీకరణ తర్వాతనే ప్రజల వైఖరిలో మార్పు వచ్చింది. వారివద్ద నుండే ధనం బ్యాంకుల లోకి వచ్చింది. అక్కడినుండి అది పెట్టుబడుల రూపంలో వచ్చి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేసింది. ఇప్పుడు మన ప్రభుత్వం కాలాన్ని మళ్ళీ వెనక్కి నడిపించాలని చూస్తోంది. ఇప్పుడు మన దేశ ఆర్థిక వ్యవస్థ ఆనాటి వలస పాలన రోజుల్లో ఉన్నట్టే తయారౌతోంది. ఈ నిజాన్ని దాచిపెట్టడం వలన ప్రయోజనం లేదు. ఆర్థిక సంస్థల మీద ఎటువంటి ఆంక్షలూ లేవు. అవి స్పెక్యులేటివ్ పెట్టుబడుల వైపు తమ వనరులను మళ్ళించకుండా నిరోధించే విధానాలేవీ ఇప్పుడు అమలులో లేవు. ఉన్న కొద్దిపాటి చట్టాలూ ఆ విధమైన మళ్ళింపును నిరోధించగల శక్తి కలిగి లేవు. బ్యాంకులను జాతీయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు దాని ప్రధాన ఉద్దేశ్యం వేరు. నాటి తక్షణ అవసరాలు ఆ నిర్ణయం వెనుక ప్రధాన భూమిక పోషించాయి. అంతవరకూ నిర్లక్ష్యం చేయబడిన రంగాల అభివృద్ధికి కావలసిన సంస్థాగత రుణాలను అందుబాటు లోకి తేవడమే ఆ తక్షణ అవసరం. అప్పుడు ఆ రంగాల అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి అత్యంత అవసరం. అటువంటి రంగాల్లో చిన్న రైతుల వ్యవసాయం ఒకటి. తక్కువ వడ్డీకి ఆ రైతులకు ప్రాధాన్యతాక్రమంలో రుణాలు అందుబాటు లోకి తెచ్చి తప్పనిసరిగా వ్యవసాయ రంగంలోకి పెట్టుబడులు వచ్చేలా చేశారు. ఆ విధంగా వచ్చిన రుణం భూస్వాములకు, పెద్ద రైతులకు ప్రధానంగా దక్కిందన్నది వేరే సంగతి. అలా ఎగుడుదిగుడుగా వ్యవసాయ రంగంలో రుణాలు పంపిణీ అయినా, మొత్తం మీద హరిత విప్లవం అన్నది విజయవంతం కావడానికి ఆ బ్యాంకు రుణాలు కీలకంగా తోడ్పడ్డాయన్నది మనం గమనించాలి. హరిత విప్లవం వలన పర్యావరణం దెబ్బ తినిపోయిందని బాధపడేవారు బాధ పడొచ్చు గాక. కాని బ్యాంకుల జాతీయీకరణ, అనంతరం సాధించిన హరిత విప్లవం మన దేశాన్ని సంపన్న పశ్చిమ దేశాల ఆధిపత్యం నుండి, "ఆహార సామ్రాజ్యవాదం" బారినుండి విముక్తి చేశాయన్నది తిరుగులేని వాస్తవం. బ్యాంకులను తిరిగి ప్రైవేటీకరించమని నయా ఉదారవాదం మన ప్రభుత్వం మీద చాలా కాలం నుండీ ఒత్తిడి తెస్తోంది. ఇంతవరకూ ఉన్న ప్రభుత్వాలు ఆ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. కాని ఇప్పుడున్న ప్రభుత్వం వేరు. దేశ ఆర్థిక వ్యవహారాల మీద ఈ ప్రభుత్వానికి అవగాహన ఏమాత్రమూ లేదు. అందుకే చాలా సులువుగా అది నయా ఉదారవాద ఆదేశాలకు తలొగ్గుతోంది. బ్యాంకులు ప్రభుత్వ ఆధీనంలో నడవడం అనేది కేవలం సంస్థాగత రుణాలను ఎక్కువ మందికి అందుబాటు లోకి తేవడం కోసం మాత్రమే కాదు, ఈ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోడానికి కూడా అది ఎంతో అవసరం.

## స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నాయకులు



కొడిమ్యాల, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి ని పురస్కరించుకొని కొడిమ్యాల మండల కేంద్రం లో తెలుగుదేశం అధ్యక్షులు గుర్రం నర్సయ్య అద్వర్యం లో ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భం గా గుర్రం నర్సయ్య మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆశాజ్యోతి తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశ లా చాటిన ప్రజానాయకుడు తెలుగు వారి ఆరాధ్య దైవం తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ తారకరామారావు 26 వ వర్ధంతి సందర్భంగా స్థానిక అంగడి బజార్లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డమీది గంగయ్య బీసీ సెల్ రాష్ట్ర నాయకులు, గజ్జల కర్ణాచారి బీసీసెల్ రాష్ట్ర నాయకులు, గుర్రం మల్లేశం బీసీ సెల్ నాయకులు, గుర్రం మల్లేశం గౌడ్ బీసీ సెల్ నాయకులు, దుబ్బాక నారాయణ సింగిల్విండో మాజీ డైరెక్టర్ జలంధర్ సూరంపేట గ్రామ శాఖ అధ్యక్షులు,ధోపతి సత్యం బీసీసెల్ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం: కూచిపూడి వెంకటేశ్వరరావు



తల్లాడ, జనవరి 18 (ప్రజాపాలన న్యూస్) :తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం తల్లాడలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 26 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి వెంకటేశ్వరరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతుంటే ఎన్టీఆర్ తెదేపా పార్టీని స్థాపించి అనతి కాలంలోనే విజయం సాధించారని గుర్తుచేశారు. తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ఎన్టీఆర్ గుర్తు ఉంటారన్నారు. తెలంగాణలో కూడా పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు పార్టీలు మారినప్పటికీ కార్యకర్తలు, అభిమానులు చెక్కుచెదరలేదన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రావూరి రవిప్రసాద్, పరుచూరి కృష్ణ, కొమ్మినేని సత్యనారాయణ, దగ్గుల శ్రీనివాసరెడ్డి, టెంట్ సురేష్, ఎండి బాబు, దుగ్గినేని వెంకటయ్య, మొక్క కృష్ణార్జున్, కొమ్మినేని నరసింహారావు, శీలం నరసింహారెడ్డి, అమరనేని సత్యనారాయణ, కందుల నారాయణ, కొత్తపెల్లి దానయ్య, వెంకటరత్నం, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి: బీజేపీ



సారంగాపూర్, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ బీజేపీ యువ మోర్చ దీటి వెంకటేష్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని మరియు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సారంగాపూర్ తహశీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నీళ్ళు నిధులు నియామకాలు కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు నిరుద్యోగుల పరిస్తితి అధ్వానంగా తయారైందని తెలంగాణ వస్తె మా బతుకులు మారుతాయని మాకు ఉద్యోగాలు వస్తాయని మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎంతో మంది విద్యార్థులు నిరుద్యోగులు నేడు ఉరి వేసుకోనే పరిస్థితికి వచ్చారని దీనికి కారణం తెరాస ప్రభుత్వమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని లేని పక్షంలో బీజేపీ ఎంతటి పోరాటానికైన సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శివ సుంకం వేణు తుపాకుల జలందర్ బాస నాగేందర్ చొప్పరి రాజు శివ రాజేష్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూటికుంట్ల గ్రామంలో పశు వైద్య శిబిరం విజయవంతం



బోనకల్, జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలో తూటికుంట్ల గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో తూటికుంట్ల గ్రామానికి చెందిన 55 గేదెలకు చూడి పరీక్షలు యద నిర్ధారణ పరీక్షలు మరియు 95 చిన్న దూడలకు నత్తల మందులు మరియు 25 పశువులకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు స్కీమ్ గురించి అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఉప సర్పంచ్ తుళ్లూరు కొండల్ రావు, వైద్యాధికారి నిషే ,ఎస్ ఎస్ నాగేంద్ర, దేవి, చిన్నయ్య సిబ్బంది ప్రసాదు ,గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, సురేష్, వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బందీగా ఉన్న మా అక్కను విడిపించండి

### పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు

### న్యాయం చేయాలని రాచకొండ సిపికి బాధితుల వేడుకోలు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :అనారోగ్యంతో ఉన్న తమ అక్క ను ను బలవంతంగా తీసుకెళ్లి నానా చిత్రహింసలు పెడుతున్నారని..బందీగా ఉన్న తమ అక్క ను విడిపించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అక్క కోసం తమ తల్లి దేవకి మానసిక వేదనతో మంచాన పడిందని వెంటనే రాచకొండ సీపీ మహేష్ భగవత్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ముగ్గురు కుమార్తెలు అంజలి, రాజేశ్వరి ,అమరావతి మీడియాతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈసీఐఎల్ లో ఉద్యోగ విరమణ పొందిన తమ పెద్దక్క సెల్వకుమారి తల్లితో పాటు తిరుమలగిరి లోని సరస్వతి నగర్ లో తమతో ఉండేదని.. గత సంవత్సరం నవంబర్ 29న తమకు తెలియకుండా యాప్రాల్ లో ఉండే రెండవ అక్క ముత్తు లక్ష్మి ,ఆమె కుమారుడు, ఆమె భర్త బలవంతంగా తమ పెద్దక్క సెల్వ కుమారిని తీసుకు వెళ్లి గదిలో బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నారనిఆరోపించారు. ఈ సమాచారం ఇరుగుపొరుగు వారి ద్వారా తమకు తమ పెద్దక్క తెలియజేసిందిందని.. వెంటనే అక్కను రక్షించేందుకు వెళ్లగా తమ రెండవ అక్క భర్త,కుమారుడు కలిసి తమపై దాడి చేశారన్నారు. వెంటనే సమీపంలో ఉన్న జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా తన వెనకాలే వచ్చిన రెండవ అక్క కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట వేచి చూస్తున్న తన చెల్లెలు, కుమార్తె పై కానిస్టేబుల్ ముందే దాడి చేశారనిఆవేదన వ్యక్తం చేశారు .ఈ విషయాన్ని సీఐ చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లగా ఫిర్యాదు ఇవ్వాలని చెప్పగా సీఐ సూచన మేరకు ఫిర్యాదు చేశామన్నారు. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత ఈ విషయంపై ప్రశ్నించగా తమ అక్కను విడిపించడం మాట అటుంచితే తమపైనే కిడ్నాప్ కేసు పెడతానని హెచ్చరించానని పేర్కొన్నారు. ఇకపోతే తమకు కనీసం రసీదు పత్రం కూడా ఇవ్వలేదని తాము ఇచ్చిన ఫిర్యాదు వాపస్ ఇవ్వాలని వేడుకున్న కనికరించలేదన్నారు.పైగా పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వెళ్లాలని హెచ్చరించారని పేర్కొన్నారు. దీనంతటికి కారణం తమ పెద్ద అక్క పేరు పై ఉన్న 200 గజాల స్థలం 33 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ 10 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్లు కారణ మన్నారు. వీటిని మొత్తం కాజేసేం దుకు నేరప్రవృత్తి ఉన్న తమ రెండవ అక్క కుమారుడు అలాగే ఆమె భర్త ప్రయత్నిస్తున్నా రని వెల్ల డించారు .ఆ డబ్బు స్థలం మాకు అక్కరలేదని తన అక్కను సుర క్షితంగా అప్పగిస్తే చాలని కోరుతు న్నారు. ఈ విషయంపై రాచకొండ సీపీ మహేష్ భగవత్ స్పందించి తమకు న్యాయం చే యాలని బాధితులు కోరుతున్నారు.

## ఎంపి అరవింద్ పర్యటన సందర్భంగా టీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



కోరుట్ల, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల నియోజక వర్గంలో టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను మంగళవారం ఉదయం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో నిజామాబాద్ఎంపీ ధర్మపురి అరవింద్ మంగళవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ నాయకులు ఎంపీ పర్యటనను అడ్డుకుంటారనే ఉద్దేశంతో ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను మంగళవారం ఉదయం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కోరుట్ల నియోజకవర్గంలో ఎంపి పర్యటనను అడ్డుకోవాలని సోమవారమే మండల టీఆర్ఎస్ నాయకులు ప్రణాళిక సిద్ధం చేశారనే సమాచారంతో,టీఆర్ఎస్ నేతల ప్రణాళికను ముందుగానే తెలుసుకున్న పోలీసులు ఎంపీ పర్యటన సజావుగా సాగేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 5.20 గంటల నుంచే అరెస్టులు చేశారు. ఎంపీ పర్యటన ముగిసిన తర్వాత నేతలందర్నీ వదిలిపెడతామని పోలీసులు అన్నారు. అరెస్టయినవారిలో కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు చీటి వెంకట్రావు,కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## 6 కోట్ల రూపాయలతో నాలా విస్తరణ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 18) :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు నుండి ఎల్లమ చెరువు వరకు రూ. 6 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న నాల విస్తరణ పనులలో భాగంగా రాంకీ పెరల్ వద్ద జరుగుతున్న నాల విస్తరణ పనులను ప్రాజెక్ట్ అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వవిప్ ఆరెకపూడి గాంధీ. ప్రజావసరాల దృష్ట్యా మరియు రాబోయే వర్షకాలం ను దృష్టిలో పెట్టుకొని నాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో అభివృద్ధి,సంక్షేమం ఆగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తున్నామని,అదేవిధంగా రాబోయే వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా నాలా విస్తరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుడదని పనుల లో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.నాలా నిర్మాణ పనుల పై పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా సన్నద్ధం కావాలని,ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముంపుకు గురికాకండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, అదేవిదంగా ప్రాజెక్ట్ మరియు జీహెచ్ ఎంసీ అధికారులు సమన్వయం తో పని చేసి పనులలో పురోగతి సాధించాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ డిఈ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు .

## కలకొడిమ కోదండ రామాలయానికి 50 వేలు వితరణ

### దాతలు అభినందించిన జడ్పీటీసీ ప్రమీల, ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు



తల్లాడ, జనవరి 18 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండల పరిధిలోని కలకొడిమ గ్రామంలో ఉన్న కోదండ రామసహిత కలకొడిమేశ్వర ఆలయానికి దాతలు వితరణ అందించారు. ఆలయ నిర్మాణానికి హైదరాబాద్ లో ఉంటున్న గ్రామానికి చెందిన జెట్టి సత్యం, సుబ్బమ్మ కుమారులు జెట్టి హనుమంతరావు, కృష్ణారావులు 50వేలు వితరణగా అందించారు. వీటిని తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల, ఆలయ చైర్మన్ దిరిశాల దాసు రావు దంపతులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఆలయ చైర్మెన్ దాసురావు కోరారు. ఈ కార్యక్రమంలో బండి మోహన్ రావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కొత్తపల్లి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి విరాళం



వికారాబాద్ బ్యూరో 18 జనవరి ప్రజా పాలన : ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని వికారాబాద్ కేంద్ర గ్రంథాలయం మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం మర్పల్లి మండల పరిధిలో గల పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి 4 లక్షల 16 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి సన్మార్గంలో నడుచుటకు ఆధ్యాత్మిక చింతన అత్యంత ఆవశ్యకమని గుర్తుచేశారు. దైవభక్తి మెండుగా ఉన్న ప్రతి వ్యక్తి సమాజ శ్రేయస్సు కొరకు ఎల్లప్పుడూ కృషిచేస్తారని పేర్కొన్నారు. సంపాదించిన సొమ్ములో ఎంతో కొంత భాగాన్ని దైవకార్యాలకు దేవాలయాల పునర్నిర్మాణాలకు సమాజ హితానికి తోడ్పడాలని సూచించారు. మనిషి సంఘజీవి కావున పరోపకారాయ ఫలంతి వృక్షః అని వక్కాణించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల జెడ్ పి టి సి మధుకర్, ఎంపీపీ బట్టు లలితా రమేష్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ సోహెల్, ఎంపీటీసీల మండల అధ్యక్షులు మల్లేశం, ఘనపురం సర్పంచ్ శంకర్ నర్సాపూర్ సర్పంచ్ ధరమ్ సింగ్ మొగిలిగుండ్ల సర్పంచ్ వెంకట్ వైస్ చైర్మన్ షఫీ పట్లూరు గ్రామం మాజీ సర్పంచ్ సురేష్, శ్రీ హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చేతిపంపులు బాగు చేయించిన సర్పంచ్ యంగల దయామణి



బోనకల్, జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి :బోనకల్ మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు నీటి కొరత లేకుండా మంగళవారం చెడిపోయిన చేతి పంపులను టెక్నీషియన్ శ్రీనివాస్ ద్వారా గ్రామ సర్పంచ్ యంగల దయామణి ఆధ్వర్యంలో బాగు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎండాకాలంలో నీటి కొరత రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చేతిపంపులను బాగు చేయించటం ద్వారా మిషన్ భగీరథ నీరు పంపిణీ లో ఏమైనా ఆటంకాలు ఏర్పడినప్పటికీ వాడుకొనే నీటికీ కొరత లేకుండా ఉండేందుకుగాను చేతి పంపులు ఉపయోగపడతాయని రిపేరు చేయించారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యంగల దయామణి,ఉప సర్పంచ్ చావా హరిత,డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్,పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి, ఎంపీటీసీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 15వ సారి రక్తదానం చేసిన టీడీపీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి



వేంపల్లి, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) :దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, మహానేత నందమూరి తారక రామారావు 26వ వర్ధంతినీ పురస్కరించుకొని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో మంగళవారం నిర్వహించిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపులో చిలుకానగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పబ్బతి శేఖర్ రెడ్డి 15వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింహులు, నాయకులు సంధ్యపోగు రాజశేఖర్, డాక్టర్ అశోక్, చోటే మియ మరియు తెలుగు యువత బజారు హేమంత్ గౌడ్, సాయి నాగార్జున, మౌళాలి, శివ మహరాజ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



ఎర్రుపాలెం జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: అంగరంగ వైభవంగా జరిగిన భీమవరం డివైఎఫ్ఐ మండల స్థాయి కబడ్డీ పోటీలు మరియు గ్రామస్థాయి కబడ్డీ జూనియర్స్ అండ్ సబ్ జూనియర్స్ సీనియర్స్ పోటీలు టగ్ ఆఫ్ వార్ అండ్ క్విజ్ చెస్ మ్యూజికల్ చైర్స్ ముగ్గుల పోటీలు సాంగ్స్ కాంపిటేషన్ వీటితో పాటు డివైఎఫ్ఐ సంక్రాంతి సంబరాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గత వారం రోజుల నుంచి సహకరించిన యూత్ కి పిల్లలకు వారి తల్లిదండ్రులకు డాన్స్ మాస్టర్ కు కాంపిటేషన్ గేమ్స్ కి జడ్జెస్ గా వ్యవహరించిన వారికి పీఈటి గార్లకు డివైఎఫ్ఐ గ్రామ కార్యకర్త లకు సహకరించిన పెద్దలకు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన భీమవరం గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## గ్రామంలో ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు పాటించండి: సర్పంచ్ భాగం శ్రీనివాసరావు



బోనకల్, జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామం లో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బాగం శ్రీను వాసరావు కరోనా ను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో కరోనా శానిటేషన్ మరియు బ్లీచింగ్ బహిరంగ ప్రదేశాలలో రోడ్డు పక్కన, బడ్డీ కోట్ల దగ్గర మరియు రేషన్ షాపు దగ్గర శానిటేషన్ చేయడం జరిగింది. సర్పంచ్ బాగం శ్రీను వాసరావు మాట్లాడుతూ గ్రామం లో ఎవ్వరికీ అయిన జ్వరం దగ్గు వచ్చినా బోనకల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో కరోన టెస్ట్ లు చేసుకోవాలని,గ్రామంలో ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని, గుంపులు గుంపులుగా ఉండకుండా కరోనా నిబంధనలు పాటించాలని, ఎవరి ఇళ్లలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్ దార సురేష్ మరియుసిబ్బంది గ్రామ పంచాయితీ కార్యదర్శి హిమబిందు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు ఘనంగా జన్మదిన వేడుకలు



మధిర జనవరి 18 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీనివాసరావు వారి ఇంటిలో పుట్టినరోజ్ను వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలపలువురు ప్రముఖుల హాజరు అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీశివాలయం చైర్మన్మధిర సేవ సమితి ఉ పాధ్యక్షుడిగాప్రజల మనిషిగా అభిమానిగా రైతుబిడ్డగా సేవా కార్యక్రమం సభ్యుడిగా మధిర పట్టణ ప్రజల మనిషిగా శ్రీనివాసరావు ప్రజల మధ్యలో ఈ కార్యక్రమం జరగటం శు భపరిణామం పుట్టినరోజు సేవాతత్పరుడు, నిరాడంబరుడు, మదిర సేవా సమితి ఉపాధ్యక్షులు, శ్రీ మృత్యుంజయ దేవస్థానం స్వామివారి మాజీ చైర్మన్ శ్రీ కోమటిడి శ్రీనివాసరావు గారి పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి సేవా సమితి



సభ్యులు మిత్రులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు అనంతరం సభ్యులు ఘనంగా సన్మానంం చేసి వారితో సేవా కార్యక్రమాల గురించి విషయాలు వారిని అభినందించారుఅనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగావారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ, శ్రీనివాస రావ్ను వారు ఎన్నో సేవ్షా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ప్రజల మనిషిగా ఎన్నో రకాలుగా సేవలందిస్తూ ప్రజల మనిషిగా వారికి మంచి జరగాలనవారి కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగజేయాలని ఆ భగవంతుని వేడుకున్నారు అదే విధంగా వారు తండ్రి తల్లి జ్ఞాపకార్థం ఎన్నో అన్నదాన కార్యక్రమాల్ను చేస్తూపేద ప్రజలకు గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాస్ మంచి జరగాలని వారు కోరారు సేవా కార్యక్రమాలలో ఎన్నోనో అవార్డులు తీసుకొచ్చి మధిరపట్నానికి ప్రజల్లో అభిమానం తెచ్చుకొని పలువురు అభినందించారుఅనంతరం అం అంశ్రీనివాస్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాపై ప్రేమ అభిమానం ప్రతి ఒక్కరికి కృతజ్ఞతల్ను తెలిపి ముందు ముందు ఎన్నో కార్యక్రమాలక్ను మీ అండదండలతో ముందుకెళ్తాం తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు మిర్యాల కాశీ విశ్వేశ్వరరావు చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి, యర్రా లక్ష్మణ్, మిత్రులు చెరుకూరి నాగార్జున, మొండి తోక సుధాకర్, స్నేహ, ప్రజా పాలన మీడియా అండ్ ఎలక్ట్రానిక్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్, విజయ్, స్వామి పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు ఉన్నప్పుడే ఆంగ్ల విద్యాబోధన సాధ్యం: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 లో తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యా ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పి రెండు సార్లు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆంగ్ల విద్యా బోధనపై దృష్టి పెట్టకపోవడం హాస్యాస్పదంగా ఉందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆంగ్ల విద్యాబోధనను స్వాగతిస్తున్నామని కానీ ప్రతి స్కూలల్లో మౌలిక సదుపాయాల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి ఉపాధ్యాయుల సంఖ్యను పెంచినప్పుడు మాత్రమే ఆంగ్ల భాష సాధ్యమవుతుందని అన్నారు. 2017 లో ఒక్కసారి మాత్రమే ఉ పాధ్యాయల నియామకం చేపట్టి ఇంత వరకు డిఎస్సి నోటిఫికేషన్ వేయకపోవడం ఉపాధ్యాయుల కొరత ఉండడం విద్యావాలంటీర్లను నియమించకపోవడం ఆంగ్ల విద్య బోధన ఎలా సాధ్యమౌతుందని సీఎం కేసీఆర్ ను జీవన్ రెడ్డి ప్రశ్నించారు. 20 వేల టీచర్స్ ఉద్యోగాలు కాలిగా ఉన్నాయని మరో 20 వేల ఉ ద్యోగాలు ఆంగ్ల బోధనకు అదనంగా నియమించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తు సంవత్సరాలు గడుస్తున్న టెట్ నిర్వహించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాద అని తిరుపతిరావు మరియు బిస్వాల్ కమిటీ ఇచ్చిన నివేదికను పక్కనపెట్టి మరో కొత్త కమిటీని నీయమించడం ఏంటని అన్నారు. 317 జీవోను పక్క దారి మళ్లించడానికే నూతనంగా స్కూలల్లో ఆంగ్ల విద్యా బోధనను తెరపైకి తీసుకువచ్చారని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త మోహన్ బండ శంకర్ కల్లెపల్లి దుర్గయ్య గాజుల రాజేందర్ కొండ్ర జగన్ పులి రాము కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యం

**జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపీఎస్**




వికారాబాద్ బ్యూరో 18 జనవరి ప్రజా పాలన : ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి సూచించారని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపీఎస్ అన్నారు. మంగళవారం రోడ్ సేఫ్టీ ఆన్లైన్ మీటింగ్ లో జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి మీటింగ్ లో అత్యధికంగా ఫ్యాటల్ రోడ్ ఆక్సిడెంట్ (ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు) లు జరిగే పోలీస్ స్టేషన్ లను గుర్తించి రోడ్ ఆక్సిడెంట్ లు జరుగుటకు గల కారణాలు, తక్షణ నివారణ చర్యల గురించి మాట్లాడటం జరిగింది. జిల్లా నుండి ఎంపికకాబడిన పరిగి పోలీస్ స్టేషన్ గురించి చర్చించడం జరిగింది. పరిగి పోలీస్ స్టేషన్ పరిధి గుండా ఎన్ హెచ్ 163 జాతీయ రహదారి పోతుంది. జాతీయ రహదారి పైన గుర్తించబడిన “బ్లాక్ స్పాట్స్” (ఎక్కువ రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యే ప్రాంతాలు) లలో ఏర్పాటు చేయాల్సిన హెచ్చరిక బోర్డ్ లు, చెట్ల పొదల తొలగింపు, రేడియం స్టిక్కర్స్,రేడియం బ్లింకర్స్ లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదలను నివారించవచ్చు. అదేవిధంగా రోడ్డు వెడల్పు చేపట్టడం మరియు డివైడర్ లను ఏర్పాటు చేయడం ద్వారా కమ్యూనిటి పోలిసింగ్ ద్వారా వాహన దారులకు, డ్రైవర్ లకు గ్రామీణ యువతకు రోడ్డు భద్రత విద్య యొక్క అవశ్యకతను,రోడ్డు పైన ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన నియమ నిబందనల గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లా నందు కళాజాత పోలీస్ బృందం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పి పేర్కొనడం జరిగింది. జిల్లాపోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదలను నివారణకు ఇతర అదికారులతో కలిసి పని చేయాలని, తమ పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్నటువంటి బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలలో సిసిటివి లను ఏర్పాటు చేసుకోవాలని మరియు హై వే లలో స్పీడ్ గన్ లను ఏర్పాటు చేసి అతివేగంగా నిర్లక్ష్యం గా వెళ్ళే వాహనాలపైనా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి తెలిపినారు.

## ఎలిమినేడు గ్రామ రైతులందరికీ న్యాయం చేస్తాం



ఇబ్రహీంపట్నం : ఎలిమినేడు గ్రామంలో రైతుల భూములు కోల్పోతున్నారని కొంతమంది రైతులను ఉసిగొల్పుతున్న సంఘటనలు వస్తున్నాయని ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలని మంగళవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎలిమినేడు గ్రామసర్వే నెంబర్ 512 లో రికార్డు ప్రకారం 378 ఎకరాల భుజమి ఉంది. ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం 369.36 గుంటలు,(32. 21) కలుపుకుని, రికార్డు లేకుండా మధ్యలో ఉన్న వారు 32.21ఎకరాలు రికార్డుకు ఎంజాయ్ మెంట్ సర్వేకు 8.12 ఎకరాలు వ్యత్యాసం ఉంది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం 5.12 రోడ్లు, 8.12 రోడ్లు కలవు గనుక గుంట భూమి కూడా మిగులుపాటు కాలేదని అవకతవకలకు ఎలాంటి అవకాశం లేదని ఎలిమినేటి సర్పంచ్ మంచిరెడ్డి అశోక వర్ధన్ రెడ్డి మరియు ఇబ్రహీంపట్నం వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి అన్నారు. అసైన్డ్ నాలుగు వందల 42, 472, 166,512 మొత్తం భూమి 581 ఎకరాలు అసైన్డ్ కుంటలు కలుపుకుంటే 638 ఎకరాల అవుతుంది. ఇందులో ఇంచుమించు 320 ఎకరాలు పరిహారం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. కొంతమంది ఇది కావాలనే ఈ భూమి విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తూ కొంతమందిని కూడగట్టుకుని మాపై బురద చల్లేవిధంగా వ్యవహరిస్తున్నారని, ఈ విషయాన్ని మేము ఖండిస్తున్నామని కరాఖండిగా తేల్చి చెప్పారు.

## ఘనంగా ఎన్టీఆర్ 26 వ వర్ధంతి



ఇబ్రహీంపట్నం జనవరి18 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడు జక్కా రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 26 వర్ధంతి ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం చెరువు కట్ట పైన ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి జల మోనిరవీందర్ మంచాల్ మండల్ అధ్యక్షులు చింతకింది చక్రపాణి పార్లమెంటు యూత్ అధ్యక్షులు జక్కా కరుణాకర్ రెడ్డి ఆదిభట్ల మున్సిపాలిటీ నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి కాసోజు వీరాచారి దాసు గౌడ్ కప్పరి అంజయ్య ఉప్పరిగూడ సొసైటీ డైరెక్టర్ బొమ్మకంటి అశోక్ బిక్షపతి గరిగే వెంకటేష్. ఇబ్రహీంపట్నం యూత్ నాయకులు మనోజ్ కుమార్. మంచాల యూత్ నాయకులు రాజేష్ .కాసోజునరసింహ చారి. తదితరులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

## కళా బృందంతో బస్సు ప్రచార యాత్ర



ఇబ్రహీంపట్నం జనవరి తేది 18 ప్రజాపాలన ప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా బస్ జాత మూడు రోజులుగా నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా మంగళవారం రోజు ఆరుట్ల చెన్నారెడ్డి కూడా బండ లేమూర్ లోయపల్లి గ్రామాలలో తిరుగుతూ కళాకారులు ఆట పాట మాట లతో రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి గణేష్, ఎం జే వినోద్ కుమార్ బస్ జాత బృందం.

## మిషన్ భగీరధ పనులను పరిశీలించిన వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 18ప్రజాపాలన ప్రతినిధి : మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల 8వ వార్డులో మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి సందర్శించారు.వార్డ్ అధ్యక్షులు నౌసు శివ,సోప్పరి లక్ష్మణ్ మరియు కాలిని వాసులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ప్రతిష్ఠను పెంచిన నాయకులు ఎన్టీఆర్ - జ్ఞానేంద్ర ప్రసాద్



శేరిలింగంపల్లి- ప్రజా పాలన. :శేరిలింగం పల్లి నియోజకవర్గం పరిధిలోని జె పి నగర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన గొప్ప నాయకులు,పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. విశ్వవిఖ్యాత నటనా సార్వభౌమునిగా చలన చిత్రసీమకు,నిరుపేదల పాలిటి ఆత్మబంధువుగా,తెలుగునాట రాజకీయ చైతన్యాన్ని రగిలించిన నాయకులు ఎన్టీఆర్ అని కొనియాడారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటిన స్వర్గీయ నందమూరి తారకరామారావు మనకు దూరమై అయినా ఆ విశ్వవిఖ్యాతుడు మన కళ్ళముందే కదలాడుతున్నట్టు ఉంది అని అన్నారు. తెలుగునాట రామరాజ్యాన్ని తిరిగి నెలకొల్పడమే ఎన్టీఆర్ కు మనం అందించే అసలైన నివాళి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. కృష్ణ రావు, కోటేశ్వరరావు, మురళి కృష్ణ, రామకృష్ణ,అప్పారావు, శ్రీధర్,ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు మరియు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి విరాళం: రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి - ప్రజా పాలన (జనవరి 18) :సిద్దిక్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు రవి కుమార్ యాదవ్ 50 వేల రూపాయలను , గుడి నిర్మాణానికి విరాళంగా ఆలయ కమిటీ వారికి తన విరాళాన్ని ప్రకటించడం జరిగింది, ముమ్ముందు కూడా ఈ ఆలయానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ఆలయ కమిటీ వారికి తెలియజేయడం జరిగింది. కమిటీ సభ్యులు , బసవరాజ్ , తిరుపతి రెడ్డి , యాదయ్య , భాస్కర్, చారి, సాగర్, గణపతి , వెంకటేష్ సుగుణమ్మ , మణేమ్మ , తదితరులు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

పెత్రమాసకు మా అమ్మ పెద్దలకు బియ్యం ఇచ్చేది. మా నాన్న ఫొటో ముందు అన్నం, కూరలు, మాంసం, పిండివంటలు విస్తరిలో నైవేద్యం పెట్టి కల్లు సాకపెట్టి, నీళ్లు ఆరగించి మొక్కేది. మేము ఎలా మొక్కాలో చెప్పేది. ఆ తరువాత అందరం తినేవాళ్లం. చనిపోయిన తల్లిదండ్రులను, తాతలను, నాన్నమ్మలను తలుచుకోవడం ఒక పవిత్రమైన కార్యంలాగా, పండగలాగా ఉండేది.

మాకు మా ప్రాంతంలో ఏడాది మొత్తంలో దసరా పండుగ అతిపెద్ద పండుగ. దసరాకు ఎంత పేదలైనా కొత్త బట్టలు కుట్టించుకుంటారు. మాంసం తెచ్చుకుంటారు. కల్లు, గారెలు, పూరీలు, బజ్జీలు, పిండివంటలు, బంధువులు... ఇంటినిండా సందడి. మామిడి తోరణాలు... ఇల్లంతా పేడ, ఎర్రమట్టితో అలకడం, ఉదయాన్నే వాకిలంతా పేడతో అలుకు చల్లడం... ఇల్లంతా కొత్త వాసన వేసేది. దసరా ముందుగానీ, దీపావళి ముందుగానీ ఇంటికి సున్నాలు వేసుకునే వాళ్లం. గోడలకు జాజుతో తీనెలు తీసేవాళ్లం

కొందరు దసరా కోసం కొద్దిరోజుల ముందు కొనుక్కొచ్చిన గొర్రె పొటేల్‌ను, మేకను కోసి కుప్పలు వేసేవారు. వాటిని పోగులు వేయడం అని అంటారు. అన్ని కుప్పల్లో అన్ని రకాల ముక్కలు, బొక్కలు సమానంగా వేసేవారు. ఆ రోజు వీలైన మేరకు ముస్లింలు హలాల్ చేసిన తర్వాత మాంసం కటికె దుకాణం నుండి తెచ్చుకునేవారు కాదు. ఇంట్లో వుంటే కోళ్లను కోసుకునే వారు. మాంసం కిలోకి 4 రూ.లు వుండేది. పోగులు వేసిన మాంసంలో బోటి పేగులు కూడా వేసేవారు. సరిగ్గా మాంసం కోసే నైపుణ్యం లేకపోవడం వల్ల అంతా బొక్కల్లాగా కనపడేది. పోగుల్లో సొంతానికి ఎక్కువ మిగలాలని ఆశపడడంవల్ల కటికెవాళ్లు అమ్మేదానికన్నా తక్కువ మాంసం వచ్చేది. దాంతో క్రమంగా కటికెవాళ్ల దగ్గరనే దసరానాడు కూడా ముస్లింలు హలాల్ చేసిన మాంసం తెచ్చుకోవడం పెరిగి పోగులు వేసి అమ్మడం బాగా తగ్గిపోయింది.పండగంటే పిల్లలమైన మాకు ఎంతో ఆనందం. అమ్మలకు క్షణం తీరిక లేకుండా పని. అమ్మ ఉదయాన్నే మా ముగ్గురికి తలకు, శరీరానికి నూనె అంటి అందరికి స్నానాలు చేయించేది. కొత్త బట్టలు వేసుకునేవాళ్లం. మధ్యాహ్నానికి ఘుమఘుమ వాసనలతో భోజనాలు... కాస్త కల్లు లేదా ఇప్పసారా... అదొక సాంప్రదాయం, సంస్కృతిలా అందరూ తీసుకునేవారు...

సాయంత్రం మూడున్నర నాలుగు గంటల నుండి స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయంనుండి ఉత్సవ విగ్రహాల సేవ మేనాలో బయల్దేరేది. అంతకుముందు గుళ్లో దాసరి యతిరాజం దంపతులు తొలి పూజ చేసేవారు. ఆ తరువాతే సేవ బయల్దేరేది. జమ్మిగద్దె వద్దకు దేవుని సేవ ఎప్పుడు చేరుతుందా అని ఎదురు చూసేవాళ్లం. తహసిల్ చౌరస్తా ప్రాంతంలో పిల్లనగ్రోవి, రబ్బరు బుగ్గలు, మొదలైన పిల్లలకు ఇష్టమైన వస్తువులు, మొలదారాలు మొదలైనవి అమ్మే వాళు బారులు తీరేవారు. పిల్లలు వాటిని కొని ఆనందంగా కేరింతలు కొడుతుండేవారు. తహసిల్ చౌరస్తా నుండి జమ్మిగద్దె దాకా స్థానికులు, సమీప గ్రామాల నుండి వచ్చిన వాళ్లు కోలలు వేస్తూ, రాగాలు తీస్తూ చుట్టూ తిరుగుతూ అనేక పాటలు పాడే వాళ్లు. కోలాటం ప్రదర్శించే వాళ్లు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి





కోరుట్ల, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోని పైడిమడుగు, యూసుఫ్ నగర్,కోరుట్ల నందు మంగళవారం రోజున బడి ఈడు పిల్లల మరియు దివ్యాంగుల సర్వే నిర్వహించారు.ఈ సర్వే లో భాగంగా బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఈ.ఆర్.పి భాగ్యలక్ష్మి,సి.ఆర్.పి పి.గంగాధర్, టి.సత్యనారాయణ, కార్తీక్ లు పాల్గొన్నారు.

## నటరత్న, తెలుగు తేజం నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



ఎర్రుపాలెం జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: తెలుగు జాతికి వన్నె తెచ్చిన నందమూరి తారక రామారావు 26 వ వర్ధంతి వేడుకలు ఎర్రుపాలెం లోని గాంధీ సెంటర్లో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, అన్నదానం చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమందుల సామేలు మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రజలను నిలువునా దోచేస్తున్న పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజలకు స్వాతంత్ర్యం మరోమారు తెచ్చిన గొప్ప ఘనుడు ఎన్టీఆర్ అని తాలూకా వ్యవస్థకు చరమగీతం పాడి మండల వ్యవస్థను స్థాపించి ప్రజల వద్దకు పాలన తెచ్చిన వ్యక్తి అని ఎన్టీఆర్ శిష్యుడిగా ఆయన పాలనకు తలదన్నేలా ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజకమైన పాలన చేపట్టారన్నారు. పేదలు, రైతులకు పాలనలో మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఎన్టీఆర్ రీతిలోనే నేడు సీఎం కేసీఆర్ సైతం ఎన్నో పేద, రైతు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని దోమందుల సామేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గురిజాల సత్యనారాయణ, సర్పంచి మొగిలి అప్పారావు, గోసు రామారావు, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ లాలు, దేవరకొండ మోహనరావు, నాగిరెడ్డి, భాస్కరరావు, అజ్జుజానీ, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో చాపకింద నీరులా విస్తరిస్తున్న కరోనా

**రోజురోజుకు పెరిగిపోతున్న కరోనా కేసులు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



మధిర ప్రజా పాలన ప్రతినిధి జనవరి 18 : మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారుఇప్పటికే మధిరలో సుమారు 40 నుండి 50 కేసులు నమోదైనట్లు సమాచారం ప్రజల అభిమానిగా ఈ సందర్భంగా ప్రజల మీడియా సభ్యుడిగా పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ప్రజలకి మనసు విప్పి చెబుతున్న ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవ సేవే మానవ సేవ.గతంలో మధిరలో కరోనా భారీనా పడి ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం..అయినా విషయం విధితమేకరోనా నన్ను టచ్ చేయలేదులే..అనే నిర్లక్ష్యం వద్దు.ఆందోళన చెందకుండా అప్రమత్తంగా తగిన జాగ్రత్తలు పట్టిద్దాం.బయటకు వస్తే తప్పనిసరిగా మాస్క్,భౌతికదూరం పాటిద్దాం అనవసర విషయాల్లో దేవాలయాల్లో బయట అవసరాన్నిబట్టి దూరం దూరంగా ఉంటూ మాస్కు ధరించి ప్రజల్లో చైతన్యం పరచాలని కరోనా నుండి అవసరానికి మించి బయట తిరగకుండా ఉందాం.కరోనాను అరికడదాం. మనమందరం ప్రజల్లో లో చైతన్యం తీసుకురావాలని వచ్చే రోజుల్లో జాగ్రత్తగా ఉంటే కరోనా నుంచి మనమందరం ఆరోగ్యంగా మన కుటుంబానికి అండగా ఉంటూ ముందుకు వెళ్దామని ప్రజా పాలన స్నేహ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ మీ అందరికీ మనసు విప్పి కోరుకుంటూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది కరోనా నుంచి బయటపడి ముందుకు వెళ్దామని వారు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

**కోటపల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్**



వికారాబాద్ బ్యూరో 18 జనవరి ప్రజాపాలన : పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ డిమాండ్ చేశారు. మంగళవారం కోటపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచి రైతులకు అన్యాయం చేసిందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, రైతుల పక్షాన ఉండి పెంచిన ధరలను తగ్గించే వరకు బీజేపీ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, పార్టీ జనరల్ సెక్రటరీ లాలయ్య, మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు మహేష్ గౌడ్, బందయ్య, సర్పంచ్ వెంకటేశం, సీనియర్ నాయకులు నక్కల బందయ్య, మైబు ,శివానందం, మల్లేశం,రాజు సదానందం, గౌరీశంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్, రషీద్, యాదయ్య, మైనార్టీ అధ్యక్షుడు అన్వర్ యూత్ ప్రెసిడెంట్ విజయ్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సేవ యే మా మార్గం- సేవ యే మా లక్ష్యం



మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు ఘనంగా జన్మదిన వేడుకలు పలువురుప్రముఖుల్ను హాజరు మధిర జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మాజీ శివాలయం చైర్మన్ శ్రీనివాస రావు గారి ఇంటిలో మధిర సేవ్వా సమితి ఆధ్వర్యంలో శ్రీనివాస రావు గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగ్గా నిర్వహించారు ఈ సందర్భంగ్గా వారు మాట్లాడుతూ సేవాతత్పరుడురుసేవాతత్పరుడు, నిరాడంబరుడు, మదిర సేవా సమితి ఉపాధ్యక్షులు, శ్రీ మృత్యుంజయ దేవస్థానం స్వామివారి మాజీ చైర్మన్ శ్రీ కోమటిడి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి సేవా సమితి సభ్యులు మిత్రులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూవారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ, వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగజేయాలని ఆ భగవంతుని వేడుకున్నారు అదే విధంగ్గా ప్రజల మనిషి ప్రజాసేవక్ను అంకితమై పలువురికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అదేకాకుండాన ఆయనకు తోచింది పలువురికి సేవా కార్యక్రమంలో అండగా ఉంటూ ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి వారి తండ్ర తల్లి జ్ఞాపకార్థం ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ అన్నదాన కార్యక్రమం చేసి అన్నంం పరబ్రహ్మ సరుపు నేని అన్నదానం చేయటం పేద ప్రజలకు చేయటం వల్ల ప్రజల్లో ప్రజల్లో మంచి అభిమానం తెచ్చుకుని ప్రజల మనిషిగా దీవించారు కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు మిర్యాల కాశీ మంచిఈవిశ్వేశ్వరరావు చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి, యర్రా లక్ష్మణ్, మిత్రులు చెరుకూరి నాగార్జున, మొండి తోక సుధాకర్, స్నేహ, ప్రజా పాలన మీడియా అండ్ ఎలక్ట్రానిక్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్, విజయ్, స్వామి పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా



కోరుట్ల,జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా సాక్షి రిపోర్టర్ పోశెట్టి పై దాడికి నిరసనగా కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తున్న ప్రెస్ వ్యవస్థలను ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించడం సహించేది లేదన్నారు. మాక్లూర్ విలేకర్ పోశెట్టి దాడికి దిగిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ ధర్నా రాస్తారోకో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సలీం ఫారుక్, అంజి గౌడ్, నవీన్,లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ ,పాత్రికేయులు బలిజ సంతోష్, నారాయణ ,శ్రీకాంత్, రాజేందర్ ,గజం శంకర్ ,శ్రీనివాస్,పరందం ,సత్య రావు, సతీష్ గోడ, కే రాజు, ఉరుమడ్ల శ్రీను, సాజిద్, ముసఫైర్, మొబిన,సలావుద్దీన్, అనాస రబ్, సుమన్, రాజా రమేష్ ,సాయి, ముఖం వాజిద్, షికారి గోపి, లింగ ఉదయ్ రాజు, ఎన్ టివి రాజు ,వెంకట్ రెడ్డి, సంతోష్,ఓం ప్రకాష్, అశోక్,మిర్జా,ముఖేష్ ,బాణల శ్రీధర్,మహమ్మద్ హుస్సేన్,కాశి రెడ్డి వెంకట్ రెడ్డి,ఇంద్రాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉసిర్కెపల్లి దీపక్ రావును పరామర్శించిన ఖేఢ్ శాసనసభ్యులు



హైదరాబాద్ 17 జనవరి ప్రజాపాలన ప్రతినిధి:ఉసిర్కెపల్లి గ్రామానికి చెందిన దీపక్ రావును పరామర్శించిన ఖేఢ్ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి.సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం మనూర్ మండలం ఉసిర్కెపల్లి గ్రామానికి చెందిన సరస్వతి భర్త దీపక్ రావు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఉసిర్కెపల్లి దీపక్ రావు ను నారాయణ్ ఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆస్పత్రి కి వెళ్లి పరామర్శించారు. త్వరలో కోలుకుంటారు అని ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు.

## లంబాడీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడి ని పరామర్శించిన చెన్నయ్య



హైదరాబాద్ 17 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: రాజ్ కుమార్ జాదవ్ ను పరామర్శించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య. లంబాడీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. రాజ్ కుమార్ జాదవ్ అనారోగ్యం తో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య. అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్ ను సోమవారం నాడు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించారు. రాజ్ కుమార్ కు త్వరలోనే కోలుకుంటారని ఆత్మ స్థైర్యాన్ని నింపారు.

## కరోనాతో జాగ్రత్తగా ఉండండి ఎర్రుపాలెం ఎస్సై మేడా ప్రసాద్.....



ఎర్రుపాలెం జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జనవరి 31వ తేదీ వరకు ఎర్రుపాలెం మండల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ యధావిధిగా అమలులో వుంటుందని ఎస్సై మేడా ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆంక్షలు అమలుల్లో వున్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. గుంపులుగా తిరగటం నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు . ఎర్రుపాలెం పోలీస్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 30 పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు ఎస్సై మేడా ప్రసాద్ తెలిపారు. నివాస, వాణిజ్య ప్రాంతాలలో, బహిరంగ ప్రదేశాలలో పగటి, రాత్రి సమయాలలో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న డీజే లతో ఊరేగింపులు చేస్తూ పిల్లలు, వృద్ధులు, రోగులు మరియు విద్యార్థులు, సాదారణ ప్రజలకు,తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న డీజే లకు అనుమతి లేదని ఎర్రుపాలెం ఎస్సై మేడా ప్రసాద్ తెలిపారు.

## శ్రీ ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో లిఫ్ట్ ఏర్పాటుకు శంకుస్థాపన



మధిర జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి :శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఈ రోజున లిఫ్టు కు శ్రీ వాసవి కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ళకృష్ణ ఈ రోజున కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ మేముబాధిత తీసుకున్నాక ప్రజలు అవసరాలు దృష్టిలో పెట్టుకొని కళ్యాణ మండపానికి లిఫ్ట్ శంకుస్థాపనచేయడం మాకు ప్రజలకు అవసరాలకి దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని శంకుస్థాపన కార్యక్రమం దిగ్విజయంచేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాస రావు మరియు కమిటీ బృందం తాపీ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ పంటకు ఎరువులు విత్తనాలు అందుబాటులో వుంచాలి

**బిజేవైఎం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్**



జన్నారం రూరల్ జనవరి 18 ప్రజాపాలన:– యాసంగి సిజాన్లో అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు ఎరువులు అందుబాటులో వుంచాలని బిజేవైఎం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో యాసంగి సిజాన్ ప్రత్యామ్నాయ పంటలకు రైతులు సిద్దమయారని తెలిపారు, రైతులు పంటలు వేయ్యాలంటే వారికి అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాల్సి ఉంటుదన్నారు, రైతులకు ఇబ్బంది కలగకుండా యాసంగి ప్రత్యామ్నాయ పంటలకు ఇబ్బంది కలుగకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని అయన కోరారు.




## నాటికి నేటికీ ధ్రువ తార మీరే: జూ ఎన్టీఆర్ ఎమోషనల్ పోస్ట్.!



తెలుగు చలన చిత్ర పరిశ్రమకే వన్నె తెచ్చిన మహనీయ నటుడు నందమూరి తారక రామారావు గారు. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచే విధంగా ఎన్టీఆర్ చేసిన ప్రయత్నాలు అన్నీ కూడా చిరస్మరణీయం. అందుకే నేటికీ కూడా తెలుగు సినిమా ప్రస్తావన వస్తే మొట్ట మొదటగా స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరునే గుర్తుకొస్తుంది.మరి నాటి తాతయ్య పోలికలనే పుణికిపుచ్చుకుని మరలా ఆయనే జన్మించారా అన్నట్టుగా మనవడు జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇపుడు తెలుగు సినిమా దగ్గర బిగ్ స్టార్ట్ అయ్యాడు. అలాగే తనకి కూడా దివంగత ఎన్టీఆర్ పై ఉన్న ప్రేమ కూడా వర్ణించలేనిది. ఎన్నో మార్లు తన తాతయ్య పట్ల ఉన్న ప్రేమని గౌరవాన్ని చెప్పుకొచ్చిన సందర్భాలు కోకొల్లలు.మరి అలాంటి మహనీయుడి వర్ధంతి నేడు కావడంతో నందమూరి అభిమానులు సహా ఆయన కుటుంబీకులు మరోసారి ఆయన పేరు గుర్తు చేసుకుంటున్నారు. మరి దీనిపై జూ ఎన్టీఆర్ కూడా భావోద్వేగ పోస్ట్ చేయడం జరిగింది. "తెలుగు ప్రజల గుండెల్లో నాటికీ.. నేటికీ.. ముమ్మాటికీ.. ధ్రువ తార మీరే" మీరే అంటూ ఎన్టీఆర్ చేసిన భావోద్వేగపూరిత పోస్ట్ ఇప్పుడు నందమూరి అభిమానులని మరింత భావోద్వేగపరిచింది.

## సర్కారు వారి పాటలో మరో బిగ్ హైలైట్ గా ఈ సీక్వెన్స్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మరియు మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రం కోసం అభిమానులు అయితే చాలా క్రేజీ గా ఎదురు చూస్తున్నారు. మరి ఇదిలా ఉండగా ఈ సినిమాలో పెట్ల స్ట్రాంగ్ కంటెంట్ తో పాటు యాక్షన్ సీక్వెన్స్ లు నెక్స్ట్ లెవెల్లో తెరకెక్కిస్తున్నాడు.మరి ఆల్రెడీ ఈ సినిమాలో దుబాయ్ యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ లెవెల్లో అవుట్ పుట్ తో వచ్చిందని టాక్ ఉంది. దీనితో ఆ సీన్ పై భారీ అంచనాలు నెలకొనగా ఇపుడు ఇంకో అదిరే సీక్వెన్స్ కోసం తెలుస్తుంది. తాజాగా కొన్ని ఫోటోలు దీనికి సంబంధించి వైరల్ అవుతున్నాయి. బీచ్ దగ్గర విలన్స్ తో పోరాట సన్నివేశం లా కనిపిస్తున్నాయ్ కానీ ఇది వేరే లెవెల్ మాస్ ఫైట్ లానే కనిపిస్తుంది. దీనితో ఈ సీక్వెన్స్ కూడా సినిమాలో ఇంకో బిగ్ హైలైట్ కావడం గ్యారెంటీ అని చెప్పాలి. ఇక ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## స్కార్స్ అకాడమీలో సూర్య "జై భీమ్" లోని సీన్..!

కోలీవుడ్ స్టార్ నటులలో ఒకరైన హీరో సూర్య తన కెరీర్ లోనే ది బెస్ట్ బ్యాక్ టు బ్యాక్ హిట్ చిత్రాలను చేసి దేశమే గర్వించే విధంగా చేసారు. ఆ సినిమాలే ఆకాశం "నీ హద్దురా" మరియు "జై భీమ్". తమిళ్ మరియు తెలుగు భాషల్లో రెండు కూడా ఓటిటి లోనే రిలీజ్ అయ్యినా భారీ హిట్స్ గా నిలవడమే కాకుండా భారతీయ సినిమాని గర్వించదగ్గ సినిమాలుగా నిలిచాయి.అయితే ఇదిలా ఉండగా వాటిలో "జై భీమ్" చిత్రం కోసం కూడా మళ్ళీ అంతర్జాతీయ సినిమా దగ్గర చర్చకు రావడం ఆసక్తిగా మారగా ఇప్పుడు ఇంకో ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్ చోటు చేసుకుంది. ఈ సినిమాలో ఒక 12 నిమిషాల మేర ఉండే కీలక సన్నివేశాన్ని ప్రపంచ ప్రఖ్యాత అవార్డు సంస్థ అయినటువంటి ఆస్కార్స్ యూట్యూబ్ ఛానెల్ వారు ప్రసారం చేశారు. ఇది ఇప్పటి వరకు ఏ తమిళ్ సినిమాకి కూడా జరగలేదని తెలుస్తుంది. ఆస్కార్ అకాడమీలో సీన్ ఇది అన్నట్టుగా దీనిని వారు ప్రసారం చేసారు. దీనితో సూర్య అభిమానులు మరింత గర్వం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇది ఒక్క వారికే కాకుండా ఇండియన్ సినిమా అంతటికీ కూడా గర్వ కారణమే అని చెప్పాలి.

## చరణ్ అంటే చాలా ఇష్టం: 'ఉప్పెన' బ్యూటీ!



'ఉప్పెన' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి వరుస సక్సెస్ లతో దూసుకుపోతోంది. తాజాగా 'ఆలీతో సరదాగా'లో ఆవెం మాట్లాడుతూ .. "బేసిగ్గా మాది 'ఉడిపి' పక్కన ఒక ఊరు .. కానీ నేను ముంబైలో పుట్టి పెరిగాను. మొదటి నుంచి కూడా నేను ఎవరితో ఎక్కువగా కలిసే దానిని కాదు. నేను కాస్త అందరిలో కలుస్తాననే ఉద్దేశంతో యాక్టింగ్ వైపు పంపించాలని మా పేరెంట్స్ అనుకున్నారు. ఆ సమయంలో యాడ్స్ చేయడానికి అవకాశం రావడంతో చేశాను. ఆ సమయంలో నేను హైదరాబాద్ వచ్చినప్పుడు నా దగ్గరికి 'ఉప్పెన' కథ వచ్చింది. ముందుగా చేయనని చెప్పాను .. కానీ కథ విన్న తరువాత ఈ సినిమా చేయాలని అనుకున్నాను.'ఉప్పెన' సినిమా నుంచి 'నీ కన్ను నీలి సముద్రం' పాటను రిలీజ్ చేసినప్పుడు నాకు చాలా మెసేజ్ లు వచ్చాయి. అంతా ఆ పాటను గురించి మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. మా ఫ్యామిలీ నుంచి ఎవరూ ఇండస్ట్రీలో లేకపోవడం వలన నాకు చాలా కొత్తగా అనిపించింది. నేను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యాననే విషయం అప్పుడే నాకు అర్థమైపోయింది. ముందుగా నాకు తెలుగు అంత బాగా రాదు. 'ఉప్పెన' సినిమా షూటింగు సమయంలో అంతా తెలుగులో మాట్లాడుతుంటే నాకు తెలుగు రాకపోవడం వలన వాళ్లకి కనెక్ట్ కాలేకపోయాను. అందువలన ఆ తరువాత నుంచి తెలుగు సినిమాలు ఎక్కువ చూశాను .. తెలుగును నేర్చుకున్నాను.'శ్యామ్ సింగ రాయ్' హిట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. 'బంగార్రాజు'లో చైతూతో కలిసి నటించడం హ్యాపీగా అనిపించింది. ఇంట్లో నేను ఎక్కువ అల్లరి చేస్తుంటాను .. 'బంగార్రాజు' సెట్లోను అలాగే ఉన్నాను. ఎందుకంటే కల్యాణ్ కృష్ణ గారు నాకు అంత కంఫర్టును ఇచ్చారు. 'ఉప్పెన' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో చిరంజీవి గారు నా గురించి చెప్పిన మాట నాకు ఓ గిఫ్ట్ లా అనిపించింది. ఆ తరువాత ఆయన తన చేత్తో చాలామంచి మాటలతో ఒక లెటర్ రాసి దానితో పాటు ఒక గిఫ్ట్ పంపించారు. ఆ లెటర్ ని ఫ్రేమ్ కట్టించుకున్నాను. మెగాస్టార్ గారు మెచ్చుకోవడం గొప్పవిషయం. 'శ్యామ్ సింగ రాయ్'లో నేను సెకండ్ హీరోయిన్ ను అనే ఆలోచన నాకు రాలేదు. సినిమా టీమ్ కూడా ఎక్కడా నాకు ఆ ఫీలింగ్ ను రానీయలేదు. 'ఉప్పెన'లో నేను చేసిన పాత్రకి పూర్తి డిఫరెంట్ గా ఉండటం వలన 'శ్యామ్ సింగ రాయ్'లో చేశాను. కొత్త పాత్రల వలన కొత్త విషయాలను నేర్చుకోవచ్చుననే ఉద్దేశంతోనే ఆ సినిమాను చేశాను. ఇక 'బంగార్రాజు'లో నేను సర్పంచ్ 'నాగలక్ష్మి'గా కనిపిస్తాను. నేను మంచిగా ఉన్నంతవరకే సర్పంచ్ నాగలక్ష్మి .. తేడా వస్తే సింహం లాంటి లక్ష్మి. తెలుగులో అందరి హీరోలతోను చేయాలనుంది. ముఖ్యంగా చరణ్ గారితో చేయాలనుకుంటున్నాను. ఆయన చేసిన 'రంగస్థలం' చూశాను .. ఆ సినిమాలో ఆయన గొప్పగా చేశారు" అంటూ తన మనసులోని మాటను బయట పెట్టింది.

## ఇదంతా కృష్ణవంశీగారి పుణ్యమే: 'బంగార్రాజు' డైరెక్టర్!



టాలీవుడ్ లో యువ దర్శకుల మధ్య ఇప్పుడు గట్టి పోటీ ఉంది. దాంతో ఎవరికి వారు కొత్త కథలతో సెట్స్ పైకి వెళుతున్నారు. హిట్ తప్పించుకోవడానికి వీల్లేకుండా పకడ్బందీగా ప్లాన్ చేసుకుంటున్నారు. తమ సినిమా గురించే అంతా మాట్లాడుకునేలా చేయడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. అలా కల్యాణ్ కృష్ణ ఈ సంక్రాంతి బరిలో 'బంగార్రాజు'ను నిలబెట్టేసి భారీ వసూళ్లను రాబడుతున్నాడు. 'సోగ్గాడే చిన్నినాయనా'తో నాగార్జునకి తిరుగులేని హిట్ ఇచ్చిన ఆయన మళ్లీ ఇంతకాలానికి అదే నేపథ్యంతో మరో హిట్ ను ఆయన ఖాతాలో జమచేశాడు.తాజాగా 'బంగార్రాజు' కథానాయిక కృతి శెట్టితో కలిసి 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అభిమానులతో అనేక విషయాలను పంచుకున్నాడు. "చిన్నప్పుడు నేను ఎక్కువగా చిరంజీవి సినిమాలను చూసేవాడిని. ఆ సమయంలో నాకు యాక్టర్ ని కావాలనిపించేది. అలా నేను కాలేజ్ కి వచ్చేసరికి యాక్టింగ్ వైపు కాకుండా డైరెక్టర్ ని కావాలనే పిచ్చిపట్టింది. అప్పటి నుంచి ఆ దిశగా సినిమాలను అబ్జర్వ్ చేయడం మొదలుపెట్టాను. ఇంట్లో చెబితే చదువు పూర్తిచేసి వెళ్లామన్నారు. అలా పీజీ పూర్తి చేసిన తరువాత ఇటువైపు వచ్చాను.చిన్న సినిమా అయినా .. పెద్ద సినిమా అయినా సినిమాను బట్టి డైరెక్టర్ ను ఇష్టపడుతూ ఉంటాను. అలా మణిరత్నం గారు .. వర్మగారు అంతా నచ్చుతారు. అయితే నాకు సినిమా పిచ్చి బాగా పెరుగుతున్న సమయంలో కృష్ణవంశీ గారి సినిమాలు నాపై ఎక్కువ ప్రభావం చూపించాయి. 'గులాబీ' .. 'నిన్నేపెళ్లాడుతా' .. 'సిందూరం' అంటే నాకు చాలా ఇష్టం. ఒక రకంగా ఇండస్ట్రీకి ఆయన లాక్కొచ్చినట్టే. నేను అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నప్పుడు నాగార్జునగారికి ఒక కథ చెప్పాను. అయితే అప్పటికి ఆయన 'మనం' సినిమా చేస్తున్నారు. నేను చెప్పిన కథలోని హీరో ఏజ్ గ్రూప్ .. 'మనం' సినిమాలోని ఆయన పాత్ర ఏజ్ గ్రూప్ కి దగ్గరగా ఉండటంతో నాగార్జునగారు ఆలోచనలో పడ్డారు. ఆ సమయంలోనే 'సోగ్గాడే చిన్నినాయనా'కి సంబంధించిన డిస్కస్ జరుగుతూ ఉండేది. ఆ సినిమాకి ఫస్టు డైరెక్టర్ ను నేను కాదు. చాలామంది దర్శకులు ఆ స్క్రిప్ట్ పై వర్క్ చేసి ఉన్నారు. ఆ స్క్రిప్ట్ ను నాకు అప్పగించి దానిపై వర్క్ చేసి తీసుకుని రమ్మన్నారు. ఆ స్క్రిప్ట్ పై 15 రోజులు వర్క్ చేసి తీసుకొచ్చి నాగార్జున గారికి వినిపించాను. ఆయన ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోయి కారెక్కారు. నచ్చేలేదేమోనని నేను అనుకున్నాను. అప్పుడు ఆయన వెనక్కి తిరిగి "కల్యాణ్ మనం ఈ సినిమా చేస్తున్నాం" అన్నారు. అలా ఆ ప్రాజెక్టు పట్టాలెక్కింది" అని చెప్పుకొచ్చాడు.

## పవన్ సార్ ని కలిసే ఛాన్స్ వచ్చినా మాటలు రావేమో!



ఈ మధ్య కాలంలో బాగా పాప్యులర్ అయిన పాటల్లో 'లాలా భీమ్లా' అనే సాంగ్ ఒకటి. పవన్ కల్యాణ్ – రానా ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి సాగర్ కె చంద్ర దర్శకత్వం వహించాడు. ఈ సినిమాకి తమన్ సంగీతాన్ని సమకూర్చాడు. ఆయన స్వరపరిచిన 'లాలా భీమ్లా' అనే పాటను అరుణ్ కౌండిన్య ఆలపించాడు. ఈ పాటతో ఆయన బాగా పాప్యులర్ అయ్యాడు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ .. "ఇంత రెస్పాన్స్ ను నేను ఊహించలేదు. ప్రమోషన్స్ లో భాగంగా నేను పాడుతున్న వీడియోను వదులుతారని అస్సలు అనుకోలేదు.ఇక ఈ పాటకి సంబంధించిన వీడియోను రిలీజ్ చేసిన తరువాత ఈ స్థాయిలో రెస్పాన్స్ ఉంటుందని ఎంతమాత్రం అంచనా వేయలేదు. సింగర్ గా నన్ను నేను నిరూపించుకోవడం కోసం చాలా కాలంగా కష్టపడుతున్నాను. లక్కీగా ఈ పాటతో బ్రేక్ వచ్చింది. పవన్ కల్యాణ్ సినిమా కోసం .. ఆయన పాత్ర కోసం పాడటం త్రివిక్రమ్ గారు రాసిన లిరిక్స్ ను తమన్ గారి సంగీతంలో పాడటం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. మ్యూజిక్ అనేది మొదటి నుంచి మా ఫ్యామిలీలోనే ఉంది. అందువలన నా చిన్నతనంలోనే నన్ను మ్యూజిక్ క్లాస్ లో జాయిన్ చేశారు.చదువు పూర్తయిన తరువాత పాటలు పాడటంపై గల ఇష్టంతో ఇటు వైపు వచ్చేశాను. 2013లో సినిమా పాటల కోసం మొదటిసారిగా రికార్డింగ్ థియేటర్లోకి అడుగుపెట్టాను. అప్పటి నుంచి కష్టపడుతూనే ఈ పాట వరకూ వచ్చాను. తమన్ గారి చాలా సినిమాలకు నేను కోరస్ పాడాను. అలాగే 'కేజీఎఫ్'తో పాటు మరికొన్ని సినిమాలకు గ్రూప్ సాంగ్స్ పాడాను. 'భీమ్లా నాయక్' పాట అంతగా పాప్యులర్ కావడానికి ముఖ్యమైన కారణం త్రివిక్రమ్ గారు. చాలా తేలికైన పదాలతో ఆయన ఆ పాట రాశారు. అందువలన ఆ పాటను చిన్న పిల్లలు కూడా పాడుకుంటున్నారు. ఈ పాటను వింటూ పవన్ గారు చాలా ఎంజాయ్ చేశారనీ .. ఆయనకి బాగా నచ్చిందనీ .. నన్ను మెచ్చుకున్నారని తమన్ గారు నాతో అన్నారు. పవన్ కల్యాణ్ గారిని నేను దగ్గర నుంచి చూశానుగానీ ఎప్పుడూ ఆయనతో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. ఆయన పక్కన కూర్చుని మాట్లాడే అవకాశం వచ్చినా నాకు మాటలు రావేమో. ఆయన పాటల్లో నాకు 'చెలియా చెలియా చిరుకోపమా' చాలా ఇష్టం. ఆయనకి మరిన్ని పాటలు పాడాలని కోరుకుంటున్నాను. ఏ పాటనైనా ఎంజాయ్ చేస్తూ పాడటం వల్లనే హండ్రెడ్ పెర్సెంట్ అవుట్ పుట్ ఇవ్వగలుగుతాము. అప్పుడే జనం కూడా అందుకు తగినట్టుగా రెస్పాన్స్ ను ఇస్తారు. వర్క్ పరంగా .. ఆర్థికంగా నేను ఎప్పుడూ కూడా కష్టాలు పడింది లేదు. తెర వెనుక నేను అనుకున్న మార్గంలో ముందుకు వెళుతూనే ఉన్నాను" అంటూ చెప్పుకొచ్చాడు.

## హిందీలో "అల వైకుంఠపురములో" రిలీజ్ పై లేటెస్ట్ అప్డేట్.!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా "పుష్ప ది రైజ్" పాన్ ఇండియన్ లెవెల్లో ఎంత పెద్ద హిట్ అయ్యిందో చూసాము. అలాగే ఓటిటి లో రిలీజ్ అయ్యాక ఈ భారీ సినిమాకి మరింత స్థాయిలో ఆదరణ మొదలైంది. మరి ఈ చిత్రానికి ముఖ్యంగా హిందీ ఆడియెన్స్ లో నెక్స్ట్ లెవెల్ రెస్పాన్స్ రావడం అయితే అల్లు అర్జున్ అభిమానులని మరియు టాలీవుడ్ ఇండస్ట్రీ వర్గాలని షాక్ గురి చేసింది.దీనితో బన్నీ కి నార్త్ ఆడియెన్స్ లో ఈ రేంజ్ క్రేజ్ ఉందా అని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక ఈ క్రేజ్ తో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ గా నటించిన లాస్ట్ అండ్ రీసెంట్ బ్లాక్ బస్టర్ "అల వైకుంఠపురములో" కూడా థియేట్రికల్ గా హిందీలో రిలీజ్ చెయ్యడానికి ఫిక్స్ చేశారు. మరి లేటెస్ట్ గా ఈ ఈ సినిమా హిందీ రిలీజ్ పై అప్డేట్ బయటకి వచ్చింది.దీని ప్రకారం ఈ చిత్రాన్ని ఇదే "అల వైకుంఠపురములో" టైటిల్ తోనే రిలీజ్ చేయడం ఫిక్స్ అయ్యింది అలాగే ఈ చిత్రాన్ని వచ్చే జనవరి 26న రిలీజ్ చెయ్యబోతున్నట్టు ఇప్పుడు కన్ఫర్మ్ చేసారు. ఇక ఈ సినిమా అక్కడ ఎలాంటి ఆదరణ వస్తుందో చూడాలి. మరి ఈ సినిమాని మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తెరకెక్కించగా పూజా హెగ్డే హీరోయిన్ గా నటించింది అలాగే థమన్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ ఈ సినిమాకి ఇచ్చాడు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB
INVESTORS AMONGST MEMBERS SNEHA MACS

### స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989